శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## కొండబిట్రగుంటలో వైభవంగా పౌర్ణమి గరుడ సేవ



**బిట్రగుంట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో భాద్రపద మాస పౌర్ణమిని పురస్కరించుకొని దాతల సహకారంతో శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామికి గరుడ సేవ మహోత్సవం అత్యంత కనులవిందుగా జరిగింది. ప్రతి నెల పౌర్ణమి రోజున తిరుమల తిరుపతి దేవస్థానం మాదిరిగానే పౌర్ణమి గరుడ సేవ నిర్వహించడం తెలిసిందే. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు అధిక సంఖ్యలో భక్తులు హాజరుకాగా ఉత్సవ నిర్వహణ కార్యక్రమాన్ని ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో అరవ రాధాకృష్ణలు పర్యవేక్షించారు.

## శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సేవలో సిఎం సెక్రటరీయట్ డి .రాధాకృష్ణమూర్తి దంపతులు



**బుచ్చి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** అమరావతి సిఎం సెక్రటరీయట్ డి రాధకృష్ణమూర్తి దంపతులు శుక్రవారం నాడు శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్దానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు దంపతులు, ఆలయ ఇఒ గిరికృష్ణా వారిని అతిధి మర్యాదలతో స్వాగతించారు. శ్రీలక్ష్మీగణపతిని, శ్రీమల్లికార్జునస్వామివారిని, శ్రీకామాక్షితాయి ని, శ్రీసుబ్రమణ్యస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అతిధులను శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు.

## వైభవంగా శ్రీమల్లికార్జునస్వామి, కామాక్షితాయి కళ్యాణం



**బుచ్చి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిదిలో నిత్య కళ్యాణం వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేదమంత్రోచ్చరణ నడుమ స్వామి అమ్మవారి కళ్యాణం నిర్వహించారు. ఈకళ్యాణం తిలకించేందుకు భక్తులు పెద్దఎత్తున పాల్గోన్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమాలను ఆలయ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ గిరిబాబు ,పాలక మండలి సభ్యులు పర్యవేక్షించారు.

## కొండబిట్రగుంట దేవస్థానాన్ని సందర్శించిన జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్



**బిట్రగుంట, సెప్టెంబరు 29 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానాన్ని జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావు సందర్శించారు. దేవదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్‌కు ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఆలయ కార్యనిర్వహణాధికారి అరవ రాధాకృష్ణలు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దేవస్థానంలో ప్రత్యేక పూజలు అనంతరం శ్రీనివాసరావు ఇవో కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో ఎంతో ప్రసిద్ధి గాంచిన పాశస్త్యం కల్గిన దేవాలయలలో ఒకటైన కొండబిట్రగుంట దేవస్థానానికి ఎంతో చరిత్ర వుందని ఇటువంటి దేవస్థానంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చొరవతో దాతల సహకారంతో అభివృద్ధి పనులు జరగడం శుభపరిణామమన్నారు. కొండదిగువున స్వర్గీయ అమరా బచ్చు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కృష్ణకుమార్ బచ్చు దంపతులు సుమారు 75 లక్షల రూపాయలతో అన్నదాన సత్రం, ఇవో కార్యాలయ భవనాలను నిర్మిస్తున్నారని ఈ పనులు మరో రెండు నెలలో పూర్తి కానున్నాయన్నారు. దేవస్థానానికి ఇంత పెద్దమొత్తంలో దాతలు ముందుకొచ్చి అభివృద్ది కార్యక్రమాలకు తమవంతు సాయం అందించడం ఎంతైనా అభినందనీయమన్నారు. కొండ దిగువున పుష్కరిణి ఆధునీకరణ పనులు కూడా త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. టిటిడి నిధులతో పడమర, దక్షిణం రాజగోపుర నిర్మాణాలకు కూడా నిధులు మంజూరయ్యాయని నిధులు అందగానే వాటిని కూడా వచ్చే బ్రహ్మోత్సవాల లోగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం టిటిడి మాదిరిగానే నిత్య పూజల్ని ఇక్కడ ప్రవేశపెట్టడం పట్ల ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రిని ఆయన అభినందించారు.

## సిబ్బంది సంక్షేమమే ముఖ్యం



**నెల్లూరు క్రైమ్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త** జిల్లాలోని పోలీసు సిబ్బంది సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా భావించి పోలీసు వెల్ఫేర్ డే నిర్వహించిన జిల్లా ఎస్పీ డాక్టర్ కే.తిరుమలేశ్వరరెడ్డి నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో అర్జీలను స్వయంగా స్వీకరించి సమగ్రంగా విని, వారితో ముఖాముఖి మాట్లాడి సమస్య పరిష్కరిస్తానని భరోసా కల్పించిన ఎస్పీ. విధి నిర్వహణలో బాధ్యతగా విధులు నిర్వహించాలని, అనధికారికంగా గైర్హాజరు అవుతూ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే సహించేది లేదని హెచ్చరించారు. మీ నిర్లక్ష్యం కారణంగా మీతో పాటు మీ కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడతారు. తద్వారా ప్రమోషన్స్, ఇంక్రిమెంట్స్ నష్టపోతారని తెలిపారు. స్పెషల్ పార్టీ సిబ్బంది పోస్టింగ్స్ విషయంలో ఒత్తిడి చేయవద్దు.. బాధ్యతగా విధులు నిర్వహించండి, పరిస్థితులు, సమయానుకూలంగా మొదటి ప్రాధాన్యతతో మీకు పోస్టింగ్స్ వేస్తామని భరోసా కల్పించారు. వృత్తిపరమైన, ఆరోగ్యపరమైన, మహిళాకానిస్టేబుల్స్ సమస్యల అర్జీలపై సత్వరమే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ చెప్పారు. సస్పెన్షన్, డిజర్షన్ నుండి విధులకు తీసుకోవడం, ప్రమోషన్, బదిలీలు, సర్వీసు సంబంధిత సమస్యలు, గ్రేడ్ ఇంక్రిమెంట్, డిప్యూటేషన్, భద్రత, హౌసింగ్ లోను సంబంధిత అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు సంబంధిత అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) హిమవతి, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో 73 కళాశాలలకు షోకాజ్ నోటీసులు జారీ



**నెల్లూరు, సెప్టెంబరు29 ప్రభాతవార్త-విద్య** బోర్డు నిభందలను ఉల్లగించిన కళాశాలలను ఉపేక్షించేది లేదని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఏ.శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడారు. తాను ఆర్ఐఓగా బాధ్యతలు స్వీకరించిన నాటినుండి జిల్లాలోని అన్నీ కళాశాలలను, వాటి శాఖలను కృనంగా పరిశీలించటం జరిగిందన్నారు. 93కుపైగా కళాశాలలను పరిశీలించామని, ఇందులో నిభందనలు పాటించని 73 కళాశాలలకు రాత పూర్వంగా షోకాష్ నోటీసులు ఇవ్వటం జరిగిందన్నారు. నోటీసులు అందుకున్న కళాశాలలో 43 కళాశాలలు తమకు రిప్లై ఇవ్వటం జరిగిందని, రిప్లై ఇవ్వని కళాశాలలను నిభందనలు మేరకు అనుమతులు రద్దుచేయటం జరుగుతుందన్నారు. అనుమతులు లేని కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నామని, ఒక్క శాఖ అనుమతులులతో అనేక శాఖలు నడుతుపున్న కళాశాలలపై, ఇంటర్‌బోర్డు అనుమతితో కళాశాలల నడుపుతూ నీట్, జెయియిల పేరుతో తరగతులు నిర్విహిస్తున్నన కళాశాలలకు భారీ జరిమానాలు విధించనున్నామన్నారు. అలాగే నగరంతోపాటూ జిల్లాలోని అనేక కళాశాలలకు కనీస సదుపాయాలపైన గదుల నిర్మాణం, పార్కింగ్ సౌకర్యం లేవని, మరికొని న్న కళాశాలలు నిభందలకు విరుద్దంగా లక్షల రూపాయల ఫీజులు వసూల్లు చేస్తునట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అన్నిటిని పరిశీలించి ఉన్నతాధికారులకు జాబితా పంపింటచం జరిగిందని, ఆయా కళాశాలలపై త్వరలోనే తగిన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు.

## కామాక్షితాయి సేవలో అడిషనల్ సెక్రటరీ



**బుచ్చి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** అడిషనల్ సెక్రటరీ టిఆర్‌బి డిపార్ట్‌మెంట్ ఎపి సెక్రటరీయట్ బి.నరసింహారెడ్డి దంపతులు శుక్రవారం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్బంగా దేవస్దానం చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు, దేవస్దానం కార్యనిర్వహణాధికారి విరుపావఝుల గిరి కృష్ణా వారికి స్వాగతం పలికారు. వారు లక్ష్మీగణపతిని, శ్రీమల్లికార్జునస్వామివారిని, శ్రీకామాక్షితాయి ని, శ్రీసుబ్రమణ్యస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అతిధులను శేషవస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు.

# అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి





**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందని అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు వైఎస్సార్ వాహన మిత్ర పథకం కింద జిల్లాలో 5వ విడతలో 16,516 మందికి రూ.10వేల రూపాయల వంతున 16 కోట్ల 51 లక్షల 60వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖా మాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. వైఎస్సార్ వాహన మిత్ర పథకం లబ్దిదారులకు ఐదో విడతలో ఆర్థిక సాయం రూ.10వేలు వంతున అర్హులైన లబ్దిదారుల ఖాతాలకు జమ చేసే కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడ విద్యాధరపురం నుండి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సహకార, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖా మాత్యులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్, డీటీసీ చందర్, డీఆర్డీఏ పీడీ సాంబశివారెడ్డి, ఆర్డీఓ సుధాకర్‌రెడ్డి, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్, వైఎస్సార్ వాహన మిత్ర లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వైఎస్సార్ వాహన మిత్ర పథకం కింద జిల్లాలో 16,516 మందికి 16 కోట్ల 51 లక్షల 60వేల రూపాయల మెగా చెక్కును మంత్రి గోవర్ధన్‌రెడ్డి జిల్లా కలెక్టర్ హరినారాయణన్‌తో కలిసి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు లక్షలు పెట్టుబడి పెట్టి వాహనాలు కొనుగోలు చేసి రోజువారి ఆదాయంతో జీవనం నెట్టుకువస్తున్న చిన్నచిన్న వాహన యజమానులకు ప్రభుత్వ పరంగా చేయూత అందించాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ వాహన మిత్ర పథకాన్ని ప్రవేశపెట్టి ప్రతి సంవత్సరం 10వేల రూపాయల వంతున 5 విడతల్లో ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. పాపం ఆటోడ్రైవర్లు రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితిలో రోజు వచ్చే ఆదాయంతో రోజువారి అవసరాలను తీర్చుకుంటారన్నారు. వాహనాలకు చిన్నపాటి మరమ్మత్తులు వచ్చినా ఇన్సూరెన్స్ కట్టాల్సి వచ్చినా, పిట్ నెస్ తెచ్చుకోవాలన్నా అదనంగా నగదు అవసరం అవుతుందని, ఈ పరిస్థితుల్లో వడ్డీకి తెచ్చుకుంటూ ఆ నగదుకు వడ్డీ కట్టుకుంటూ ఇబ్బందులు పడుతున్న పరిస్థితుల్లో ఆ వర్గాన్ని గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి సంవత్సరానికి రూ.10వేలు వంతున ఐదు విడతల్లో 50 వేలు ఆర్థిక సహాయం అందజేయడం ముఖ్యమంత్రి ఔదార్యానికి నిదర్శనం అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపుగా 2,75,931 కుటుంబాలకు 276 కోట్ల రూపాయలు ఈరోజు ఒకే విడతలో విజయవాడలో జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి బటన్ నొక్కి వైఎస్సార్ వాహన మిత్ర పథకం లబ్దిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మొత్తం ఐదు విడతల్లో రూ.50వేలు వంతున దాదాపుగా 1,302 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు మంత్రి వివరించారు. నెల్లూరు జిల్లాలో 5వ విడతలో దాదాపుగా 16,516 మందికి 16 కోట్ల 51 లక్షల 60వేల రూపాయలు ఈ రోజు లబ్దిదారుల ఖాతాలో జమచేయడం జరిగిందన్నారు. గత నాలుగు విడతల్లో 75,091 కుటుంబాలకు 75కోట్ల 9 లక్షల 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేయగా, మొత్తం 5 విడతల్లో 50వేల రూపాయలు అందజేసినట్లు మంత్రి వివరించారు. లబ్దిదారుల వారీగా రాష్ట్రంలో విశాఖపట్నం జిల్లా మొదటి స్థానంలో ఉండగా, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రెండో స్థానంలో ఉందని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రవాణా శాఖ సిబ్బంది అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఈ పథకం వర్తింపచేయడంలో ప్రత్యేక దృష్టి సారించడం పట్ల రాష్ట్రంలో మన జిల్లా రెండో స్థానంలో నిలిచిందని, ఇంకనూ అర్హత కలిగి ఈ పథకం రాకపోతే వారు దరఖాస్తు చేసుకున్నట్లయితే వారికి కూడా ఈ పథకం వర్తింపచేయడం జరుగుతుందని మంత్రి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ శ్రీ చందన, బ్రేక్ ఇన్‌స్పెక్టర్లు మురళీమోహన్, బాలమురళి, పూర్ణచంద్రరావు, స్వప్నిక్‌రెడ్డి, ఏఓ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**కావలి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా ప్రజలు సమస్యల్ని పరిష్కరించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.కూర్మనాధ్ తెలిపారు. కావలి ఆర్డీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో శుక్రవారం కావలి, కావలి రూరల్‌కు సంబంధించి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్, జెడ్పీ సిఇవో చిరంజీవి, నుడా వైస్ చైర్మన్ బాపిరెడ్డి, కావలి ఆర్డీవో శీనానాయక్‌లు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వివిధ సమస్యలపై 67 అర్జీలు రాగా అక్కడికక్కడే 3 అర్జీలను పరిష్కరించారు. ఈ సందర్భంగా జెసి కూర్మనాథ్ మాట్లాడారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రతి వారంలో రెండు రోజులు ప్రతి మండలంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు సమస్యలు తెలియజేసి వారి సమస్యలు పరిష్కరించుకునేందుకు ఎంతగానో ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల సమస్యలు తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరించేందుకు జగనన్నకు చెబుదాం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి డివిజన్, కావలి పట్టణ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రుల నిర్వహణపై సమీక్ష



**నెల్లూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దర్గా మిట్ట శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానంలో అంగరంగ వైభవంగా నిర్వహించే శరన్నవరాత్రుల నిర్వహణపై ఉన్నతాధికారులతో ఎంపీ రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రభాకర్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. భక్తులకు చిన్నపాటి అసౌకర్యం కూడా కలగకూడదని అధికారులను ఆదేశించారు. గతంలో కంటే మిన్నగా ఉత్సవాలు నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీ సూచించారు. అక్టోబరు 15వ తేదీ నుంచి 24వ తేదీ వరకు జరగనున్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాలను అత్యంత వైభవోపేతంగా, ప్రతిష్మాత్మకంగా నిర్వహించేందుకు అమ్మవారి దేవి శరన్నవరాత్రులకు హాజరయ్యే భక్తులకు చిన్నపాటి అసౌకర్యం కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఆదేశించారు. అదే విధంగా విద్యుత్ సరఫరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఏ సమయంలో కూడా లోపం రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని విద్యుత్‌శాఖ అధికారులకు సూచించారు. త్రాగునీటి సమస్య తలెత్తకుండా ఇరిగేషన్ శాఖ అధికారులు, కార్పొరేషన్ శాఖ అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. గతం కంటే ఈ ఏడాది శ్రీదేవి శరన్నవరాత్రులను ఎంతో ప్రతిష్మాత్మకంగా, భక్తిశ్రద్దలతో నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. వైద్య శిబిరాలను అందుబాటులో ఉంచాలని స్థానిక డివిజన్ ఇన్‌చార్జిలు, వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సహాయ సహకారాలను తీసుకొని ఆయా శాఖల అధికారులు, సిబ్బంది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. నెల్లూరు నగర మేయర్ పోట్లూరి స్రవంతి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, కార్పొరేషన్ కమీషనర్ వికాస్ మర్మత్, నెల్లూరు ఆర్డీఓ మలోల, జిల్లా దేవాదాయ శాఖ అధికారి జే.శ్రీనివాసులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులు, సన్నపురెడ్డి పెంచలరెడ్డి, 28వ డివిజన్ ఇన్‌ఛార్జి నెల్లూరు మదనమోహన్‌రెడ్డి, దేవస్థానం కమిటీ చైర్మన్, కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, మూలే విజయభాస్కర్‌రెడ్డి, మల్లిఖార్జున యాదవ్, దేవాదాయ శాఖ అధికారులు, దేవస్థానం బోర్డు కమిటీ సభ్యులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు



**నెల్లూరు అర్బన్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త** జిల్లా వ్యాప్తంగా ఈనెల 30వ తేదీ నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించగా, నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి, ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి, కలెక్టర్ హరినారాయణన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశం, ఆవశ్యకత, అమలు తీరు, క్యాంపులు నిర్వహణ మొదలైన అంశాలపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్షతో పేదలకు మరింత మెరుగైన వైద్యం అందించడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. నేటి నుంచి అక్టోబరు 31వరకు గ్రామ స్థాయిలో 525, అర్బన్ పరిధిలో వచ్చే నెల 3 నుంచి 28 మొత్తం 553 జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలు జరుగుతాయని, మొదటి రోజు 33 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్టు డాక్టర్లు, పీహెచ్‌సీ డాక్టర్లు, సిబ్బంది వైద్య సేవలు అందిస్తారన్నారు. ఆరోగ్యశ్రీపై కూడా అవగాహన కల్పిస్తామన్నారు. మొదటి దశ సెప్టెంబరు 15 నుంచి ప్రారంభమై ఇంటింటికి వెళ్లి వాలంటీర్ల ద్వారా అవగాహన కల్పించినట్లు చెప్పారు. రెండో దశలో ప్రతి ఇంట్లో అవసరమైన ఏడు రకాల పరీక్షలు చేసి, వైద్య సహాయం అవసరమైన వారిని గుర్తించినట్లు చెప్పారు. వైద్య సహాయం అవసరమైన వారికి నేటి నుంచి ప్రారంభమయ్యే ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో వైద్య సేవలు అందజేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

**ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రతి ఒక్కరికి ఆరోగ్య భరోసా:** ప్రతి ఒక్కరికి ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ఆరోగ్య భరోసా కల్పించాలనే ప్రధాన ఉద్దేశంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారని ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. ఐదు దశల్లో జరగనున్న ఈ కార్యక్రమంలో మొదటగా వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి అవగాహన కల్పిస్తారని, రెండో దశలో సీహెచ్‌ఓలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ మొదలైన పరీక్షలు చేస్తారని, మూడో దశలో మరొకసారి వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి పరీక్షలు చేస్తారని, మూడో దశలో మరొకసారి వాలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్లి క్యాంపు నిర్వహణ సమాచారిన్న తెలియజేస్తారన్నారు. నాల్గో దశలో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహించే స్పెషలిస్టు వైద్యుల పర్యవేక్షణలో రోగులకు వైద్య సేవలు, మందులు పంపిణీ చేస్తారని చెప్పారు. మెరుగైన వైద్యం అవసరమైన రోగులను గుర్తించి ఆరోగ్య శ్రీ నెట్వర్క్ ఆసుపత్రులకు పంపనున్నట్లు చెప్పారు. విజయ డెయిరి చైర్మన్ రంగారెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ ఉదయగిరి సబ్ బ్రాంచ్ చైర్మన్ గాజుల ఫారుక్ అలీ, డీఎంహెచ్ఓ పెంచలయ్య, డీపీఓ సుస్మిత, డీసీహెచ్ఎస్ రమేష్‌నాథ్, ఆరోగ్య శ్రీ హెల్త్ కేర్ ట్రస్టు చంద్ర శేఖర్, వైద్యులు, ఏఎన్ఎంలు, ఆరోగ్య మిత్రలు తదితరులు పాల్గొన్నారు.

## నాదేశం-నామట్టి పై ర్యాలీ




**అనంతసాగరం, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల హిల్ కాలనీలోని మండల పరిషత్ పాఠశాలలో శుక్రవారం నాదేశం-నామట్టి కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధా నోపాధ్యాయురాలు ప్రసున విద్యార్థులకు దేశం, మట్టి ప్రాముఖ్యతను విదాయర్థులకు అవగాహన కల్పిం చారు. అనంతరం విద్యార్థులు జైజవాన్,జైకిసాన్, నాదేశం నామట్టి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వ హించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విదాయర్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రం జాషువా 128 వ జయంతి వేడుకలు




**సీతారామపురం సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** సీతారామపురం మండలంలోని స్త్రీశక్తి భవన్‌లో గుర్రం జా షువా 128 వ జయంతి వేడుకలు మహానీయులు వి గ్రహాల నిర్మాణ కమీటి ఆద్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. గుర్రం జాషువా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పిం చారు. డాక్టర్ కలవెల ఎలిషాకుమార్ఆద్వర్యంలో తహసిల్దారు ఎం. సుధాకర్‌రావు, ఎంపిడిఒ రంగసుబ్బరాయుదు, ముఖ్య అతిధులుగా హాజరు అయ్యారు.అనంతరం వారు మాట్లాడుతు తెలుగుసాహిత్యంలో మరపురాని జాతీయస్దాయి కవిగా సమాజంలోని రుగ్మతలను.వివక్షతను,దురాచారాలను తన సాహిత్యం ద్వారా సమాజంముందు వుంచి ప్రజలలో చైతన్యం తెచ్చిన మహాకవి జాషువా అని వారు కొనియాడారు.తిరుపతి వెంకటకవులతో గండపేరం దం తొడిగించుకొని గుంటూరు పురవీదులలో అంబారిపై ఉరేగిన ఏకైక సమసమాజ స్వాప్నికుడని ఆయన సేవలను కొనియాడారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు ఎబి .రమణయ్య మాట్లాడుతు జాషువా పద్యాలు వాటిలోని అర్దంలు సామాజిక స్పృహ చైతన్యం గురించి వివరించారు.బ్రాహణ,వశిష్ట మహర్షి,మాదిగ అరుందతీకి పుట్టిన పిల్లలు బ్రాహ్మణులు కాగా,యాదవ్ వీరయ్యకు మాదిగ లింగమ్మకు పుట్టిన జాషువాను మాదిగగాను అంటరానివానిగా చూసి ఎన్నో అవమానాలు పరిచింది ఈ సమాజం, ఆ అవమానం నుండి ఆత్మ గౌరవంతో ఆయన కలంనే గళం చేసుకొని ప్రపంచాన్ని మేలు కోల్పాడని అన్నారు. ఈకార్యక్రమంలో ఎపిఎం సుదాకర్‌రావు, మహిళ సమాఖ్య సభ్యులు,విగ్రహ్ నిర్మాణ కమీటి సబ్యులు, పాల్గోన్నారు.

## ముస్లీం ఉర్దూ గురుకుల పాఠశాలను విస్మరించారు




**బుచ్చి సెప్టె ంబర్ 29 ప్రభాతవార్త** నెల్లూరునగరంలో అక్కల చెరువు ప్రాంతంలో ఉన్న ముస్లీం ఉర్దూ గురుకుల పాఠశాల శిదిలావస్తుకు చేరుకుందని అవాజ్ మండల కమీటి అద్యక్షులు మునీర్ అహ్మద్ ఆవేదన వ్యక్తం చేశారు.బుచ్చిరెడ్డి పాళెంలో ఆవాజ్ మండల నాయకులతో కలిసి సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతు ఈవిష యం ఎన్ని సార్లు చెప్పినా అధికారులు పట్టించుకోలేదని ఆయ న ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు నిధులు విడుదల అయ్యాయని చెబుతారు తప్పి గురుకుల పాఠశాలను అభివృద్ధి చేయడం లేదని వారు వాపోయారు.అలా అదికారులు ఎందుకు చెబుతున్నారో అర్ధం కావడం లేదని అన్నారు. గురుకుల పాఠశాల చుట్టు మురిగునీరు చేరి అద్వాన్నంగా ఉందని అన్నారు.ఈనెల 30 వ తేది అంబాపురం నుండి అక్కల చెరువు వరకు మోటార్‌బైకు ర్యాలీ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.పాఠశాల వద్ద నిరసన చేపట్టి అనంతరం జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో ముస్లీం సోదరులందరు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమీటిసభ్యులు జానీబాషా పాల్గోన్నారు.

## స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో చంద్రబాబుని అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణం



**కావలి రూరల్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త** స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్ట్ చేయడం దారుణమని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు తెలిపారు. కావలి రూరల్ మండలం చౌదరిపాళెంలో శుక్రవారం గ్రామ స్తులతో రచ్చ బండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడారు. వైసిపి ప్రభు త్వంలో జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టా రు. నెల్లూరులోని విక్రమ సింహపురి యూనివర్శిటీని, కావలి లోని స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ని పరిశీలించడం జరిగిందన్నారు. అక్కడ యువత శిక్షణ పొంది ప్రస్తుతం లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. ఈ రచ్చబండ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా రైతు విభాగం ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, నాయకులు పోకూరి రాంబాబు,గోరంట్ల రాం బాబు, సింగమనేని హరిబాబు, బొంది చందు, మందు వాసు, కూరపాటి శ్రీనివాసులు, శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, రవిచంద్ర, నవీన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి




**కావలి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త** కావలి పట్టణ పారిశుధ్య కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు గౌరవాధ్యక్షులు పసుపులేటి పెంచలయ్య డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు కావలి మున్సిపల్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. కార్మికులకు ఇవ్వాల్సిన కొబ్బరి నూనె, సబ్బులు, యూనిఫాం, బూట్లు మున్సిపల్ అధికారులు ఇవ్వడం లేదన్నారు. ఇవ్వమని అడుగుతున్నా మున్సిపల్ అధికారులు ఇదిగో అదిగో అని దాటవేస్తున్నారని విమర్శించారు. పనిముట్లు కూడా ఇవ్వడం లేదన్నారు. పుష్కార్టులు దెబ్బతిని సక్రమంగా పనిచేయకుండా వున్న ప్పటికీ గ్లౌజులు, చీపుర్లు సక్రమంగా ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. డైలీ కార్మికులకు మూడు నెలల జీతాలు చెల్లించాల్సి వుందన్నారు. కొన్ని ఇబ్బందులతో ఒకరిద్దరు కార్మికులు ఐదు నిమిషాలు లేటుగా వచ్చినా మస్టర్ వేయకపోవడం చాలా అన్యాయమన్నారు. ఇలాంటి చర్యలను అధికారులు మానుకోవాలని కోరారు. ఇప్పటికైనా కమిషనర్ జోక్యం చేసుకొని వారికి ఇవ్వాల్సిన వస్తువులు వెంటనే ఇవ్వాలన్నారు. పనిముట్లు ఇచ్చి పుష్కార్టులను రిపేరు చేయించాలన్నారు. కొత్త డబ్బాలు ఇవ్వాలన్నారు. డైలీ కార్మికులకు మూడు నెలల జీతాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకపోతే త్వరలో ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు. సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్‌రావు,పి.తిరుపాలు, బి.కృష్ణయ్య,యూనియన్ నాయకులు తురక శీనయ్య,ఒంగోలురమేష్, కె.శివకోటయ్య,పి.జేమ్స్, ఎస్.ఆనందరావు, కె.బాబు, పి.అనిత, చిన్నమ్మ, జి.శ్రీనివాసులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## శాశ్వతమైన అభివృద్ధి చేస్తాం- ఎమ్మెల్యే అనిల్



నెల్లూరు సిటీ, సెప్టెంబరు 29, ప్రభాతవార్త ఎన్నికల కోసం హడావిడిగా పనులు చేయడం టీడీపీనేతలకే చెందుతుందని శాశ్వతమైన అభివృద్ధి చేయడమే తనకు అలవాటని నెల్లూరు సిటీ ఎమ్మెల్యే మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ తెలిపారు. నెల్లూరు సిటీ 54వ డివిజన్ భగత్ సింగ్ కాలనీ పెన్నా నది వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ మాట్లాడుతూ వెంకటేశ్వరపురం, జనార్ధన్‌రెడ్డికాలనీ, భగత్ సింగ్ కాలనీ, ఇస్లాంపేట తదితర ప్రాంతాలు వరదల కారణంగా తరచూ ముంపుకు గురవుతుంటాయని తెలిపారు. సమస్యను గుర్తించి పరిష్కరించే క్రమంలో పెన్నా నది ఒడ్డున రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో వరదలు వచ్చినప్పటికి స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రిటర్నింగ్ వాల్ సుమారు 40 అడుగుల ఎత్తులో నిర్మిస్తున్నామన్నారు. నిర్మాణ పనులు జరగడం లేదని విమర్శించే వారు ప్రత్యక్షంగా చూసి మాట్లాడాలన్నారు. టీడీపీ నేతలు ఎన్నికల కోసం హడావిడిగా నాణ్యతలేని అభివృద్ధి కార్యక్రమాలు చేశారని శాశ్వతమైన నిర్మాణాలు చేయడమే తమకు అలవాటు అన్నారు. తాను చేసిన అభివృద్ధిపై చర్చకు సిద్దమని సవాల్ విసిరారు. అవినీతికి పాల్పడిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ టీడీపీ నేతలు ధర్నాలు, ఆందోళనలు చేస్తున్నారని ప్రజా సమస్యలపై ఏ రోజు స్పందించిన దాఖలాలు లేవన్నారు.

## ఘనంగా అమృత్ కలశ యాత్ర కార్యక్రమం




**నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 29, ప్రభాతవార్త** దేశం కోసం ప్రాణత్యాగం చేసిన వారి గౌరవార్థం స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మేరి మాటీ మేరా దేశ్(నాభూమి నా దేశం) కార్యక్రమంలో భాగంగా నెల్లూరు కమిషనర్ ఆదేశాల మేరకు అమృత్ కలశ యాత్ర కార్యక్రమం శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 27/2, 27/3 లక్ష్మీసాయి నగర్, ఓల్డ్ గిరిజన కాలనీ వార్డు సచివాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ అందరూ ఇంటి ఇంటికి వెళ్ళి మట్టిని సేకరించండి అమృత్ కలశంలో వరిబియ్యం సేకరించారు. ఆ విధంగా దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి కలశాల్లో మట్టి మొక్కలు సేకరించి ఢిల్లీలోని జాతీయ యుద్ధ స్మారకస్థూపం సమీపంలో అమృత్ వాటిక పేరుతో ప్రత్యేక స్థూపం నిర్మాణంకు వినియోగిస్తారని ప్రజలకు తెలియజేయడం కోసం సచివాలయం సిబ్బందిచే పంచప్రాణప్రతిష్ఠ కూడా చేశారు సచివాలయ సెక్రటరీలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## అసైన్డ్‌భూముల చట్టసవరణను ఉపసంహరించుకోవాలి



**సైదాపురం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం అసైన్డ్ భూముల చట్టసవరణను ఉపసంహరించుకోవాలని ఈనెల 30వ తేదీన తిరుపతి జిల్లా గూడూరు రిటైర్డ్ ఎంప్లాయిస్ భవనంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించు సదస్సును జయప్రదం చేయాలని నెల్లూరు జిల్లా కన్వీనర్ డీపీ పోలయ్య తెలిపారు. స్థానిక సైదాపురంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ఫలితంగా మన రాష్ట్రంలో 58 లక్షల ఎకరాలు ప్రభుత్వ భూమిని ప్రభుత్వాలు పేదలకు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ భూమిని గ్రామాల్లోని కొంత మంది పెత్తం దారులు వివిధ కారణాలు చూపి ఆక్రమించుకుంటున్నారని తెలిపారు. అన్యాక్రాంతం అయిన అసైన్డ్ భూములను పేదలు, దళితులు, గిరిజనులకు ఇచ్చిన వాటిని వారి వారసులకు అప్పగించాలని పలు సంఘాలతో ఆందోళన చేస్తున్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా అసైన్డ్ భూముల చట్టసవరణ పేరుతో అగ్రవర్ణాలకు దారాదత్తం చేస్తుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ చట్టసవరణను ఉపయోగించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. శనివారం జరగబోయే జిల్లా సదస్సును అన్ని వర్గాల ప్రజలు, రైతులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట ఐఎఫ్‌టీయు జిల్లా కార్యదర్శి రమేష్, నాయకులు చంగలరావు, నవకోటిలు ఉన్నారు.

## దేశఅభివృద్ధి నరేద్ర మోదీతోనే సాధ్యం



**సైదాపురం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త** భారతదేశం అభివృద్ధి ప్రధాని నరేంద్రమోదీతోనే సాధ్యమని వెంకటగిరి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఇన్‌ఛార్జి ఎస్ఎస్ఆర్ నాయుడు తెలిపారు. నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబరు 2వరకు నిర్వహిస్తున్న పక్షోత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని లింగసముద్రం గ్రామంలో గిరిజనులకు పండ్లు పంపిణీ చేస్తూ ప్రతి ఇంటికి తైవాన్ జామ చెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ నాయుడు మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల్లో ప్రవాసయోజన కార్యక్రమాన్ని చేయడం జరుగుతుందని తెలిపారు. దేశ అభివృద్ధి నరేంద్రమోదీతోనే సాధ్యమని తెలిపారు. అర్హులైన ప్రతి పేదవానికి అనేక పథకాలను ప్రవేశపెట్టి దేశాన్ని బీజేపీ అభివృద్ధి పథంలో నడిపిస్తుందని తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకానలు అర్హులైన వారికి అందకుండా ప్రాంతీయ పార్టీలు అడ్డుకుంటున్నాయని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీజేపీతోనే సాధ్యమని తెలిపారు. అదే విధంగా సేవా పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక పార్టీ కార్యాలయంలో బూత్ కమిటీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షులు చాంద్‌కాశీం, నాయకులు నాగరాజు, డి.రమణయ్య, సుబ్రహ్మణ్యరాజు, వెంకట సుబ్బరాజు, బూత్ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామసాగరం సచివాలయం పరిశీలన



**సైదాపురం, సెప్టెంబరు 29, ప్రభాతవార్త** మండల పరిధిలోని రామసాగరంలో ఉన్న గ్రామ సచివాల యాన్ని ఎంపీడీఓ మీసాల వెంకటేశ్వర్లు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా హాజరు పట్టికలను తనిఖీ చేశారు. అనంతరం రామసాగరంలో శనివారం జరగబోవు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుకు సంబం ధించి సచివాలయ సిబ్బందికి, ఏఎన్ఎంలకు, ఏఎల్‌హెచ్‌ఒలకు, గ్రామవాలంటీర్లకు ముందస్తు కార్యచరణపై సమవేశం ఏర్పాటు చేశారు. వైద్యులు జనార్ధన్, శ్రావణి, ఎంఈఓ దయాకరరావు, పంచాయతీ కార్యదర్శి సైదులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయానికి పెద్ద పీట వేయండి



వరికుంటపాడు,సెప్టెంబర్ 29,ప్రభాతవార్త :ప్రభుత్వం ద్వారా అందించే ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను సద్వినీయోగం చేసుకుంటూ గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయానికి పెద్ద పీట వేయాలనీ వరికుంటపాడు గ్రామ సర్పంచ్ కొండెపోగు దిలీప్ కుమార్ అన్నారు.స్థానిక స్త్రీ శక్తి భవనంలో శుక్రవారం వెలుగు సిబ్బంది తో ఎపియం వైనారూత్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.నెల వారి ప్రగతి పై వివిఎ లు,సీసీ లతో సమావేశమైయ్యారు.అనంతరం సర్పంచ్ కొండెపోగు దిలీప్ కుమార్ తో కలిసి ప్రభుత్వం సరఫరా చేసిన ప్రకృతి వ్యవసాయం విత్తనాలను వివిఎ లకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమములో సీసీ లు రవికుమార్ ,జానకి,వెంకటరమణమ్మ,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## గడ్డి ట్రాక్టర్ బోల్తా



**మర్రిపాడు, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం నందవరం చెక్‌పోస్ట్ వద్ద ఉదయగిరి రహదారిపై వరిగడ్డి లోడ్‌తో వెళుతున్న ట్రాక్టర్ అదుపుతప్పి బొల్తాపడింది. ప్రమాదంలో ట్రాక్టర్ డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. ఆత్మకూరు వైపు నుండి దుత్తలూరు వైపు గడ్డితో ట్రాక్టర్ వెళుతుండగా మార్గ మద్యంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో వెనుకనుండి వాహన రాకపోకలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. జాతీయ రహదారి నుండి ఉదయగిరి వెళ్ళే మార్గంలో రోడ్డు ఒ పక్కకి వాలి ఉండడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

## ఉమెన్‌లెడ్ ఆద్వర్యంలో వస్త్రదుకాణం ప్రారంభం




**కలిగిరి, శెప్టెంబర్29, ప్రభాత వార్త:**ఉమెన్‌లెడ్ , కలిగిరి మండల పొదుపుసంఘాల ఆద్వర్యంలో జె.యస్ టెక్స్‌టైల్స్ శుక్రవారం ప్రారంబించారు.కలిగిరి జడ్పీటీసి పాలూరి మాల్యాద్రిరెడ్డి చేతుల మీదుగ ఈ షాపు ప్రారంబించారు.కలిగిరి సంఘబందాల ఏపియం సుజాత ఆద్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో మండ కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, ఎపిజిబి బ్యాంకు మేనేజర్ తదితరులు పాలొన్నారు. ఈసందర్భంగా ఏపియం సుజాత మాట్లాడుతూ పొదుపు సంఘాల ద్వారా ఇచ్చే రుణాలతోపాటు ప్రభుత్వం కల్పించే అదనుపు రుణాలకింద ఇలాంటి రుణాలు వ్వడం జరుగుతుందన్నారు. ఉమెన్ లెడ్‌ఆద్వర్యంలో కలిగిరి ఆంద్రప్రగతి గ్రామీణ బ్యాంకు వారి సౌజన్యంలో ఈ వ్యాపార సంస్థలను ప్రారంబించడం జరిగిందన్నారు.మండలంలో ఇప్పటివరకు ఉమెన్ లెడ్ ఆద్వర్యంలో 15 యూనిటు ప్రారంబించడం జరిగిందన్నారు.అందులో 13 యునిట్లకు ఒకొక్కదానికి రు.2లక్షలు చొప్పున మరియొక యూనిట్‌కు రు. 4.25లక్షలు. జె.యస్ బట్టల షాపు యూనిట్‌కు రు.10లక్షలు వంతున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇవన్నీకూడా ఆంద్రప్రగతి గ్రామీణ బ్యాంకు వారిసౌజన్యంతో ఏర్పాటు చేయడం జరిగిదన్నారు.ఈ కార్యక్రమంలో సుద్దల జ్యోతి, మోహన్ వెలుగు సిసి లక్ష్మీ నరసయ్య,పొదుపు సబ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జూడో పోటీలకు రాష్ట్ర జట్టు ఎంపిక



**నెల్లూరు,సెప్టెంబరు29 ప్రభాత వార్త-విద్య** అక్టోబర్ 1నుండి రాజస్ధాన్‌లోని జైపూర్ ఎస్ఎంఎస్ ఇండోర్ స్టేడిఎంలో నిర్వహించ నున్న జాతీయ సీనియర్ జూడో చాంఫియన్‌షిప్‌లో పాల్గొనే రాష్ట్ర జూడో జట్టు ఎంపి కలను శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జూడో అసోసియేషన్ అధ్యక్షులు నం రామ కిషోర్‌రెడ్డి మాట్లాడుతు నగరంలోని స్ధానిక ఇన్‌ఫాంట్ జీసెస్ మైదానంలో గత నెలలో జరిగిన రా ష్ట్రస్ధాయి సీనియర్ జూడో పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులకు వివిధ జిల్లాలనుండి ఎంపిక చేశామని, వీరికి నెలరోజులపాటూ ప్రత్యక రెసిడెన్షిల్ క్యాంప్‌నిర్వహించామని తెలిపారు. వీరిలో జాతీయస్ధాయి పోటీల్లో రాణించగలిగే సత్తా ఉన్న క్రీడాకారులకు జాతీయ జట్టుకు ఎంపిక చేయటం జరిగిందన్నారు. అనంతరం వెంకటగిరి ఎమ్మెల్యే,జిల్లా జూడో సంఘం గౌరవాధ్యక్షులు ఆనం రామనారాయణరెడ్డి, ఏపీ జూడో సంఘం ఛైర్మన్ ఆనం రంగమయూర్‌రెడ్డిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీధర్, కోశాధికారి సి.కిరణ్‌కుమార్, రాంబాబు, శశిధర్, మునవీర్ తదితరులు పాల్గొన్నారు.

## అమలులో లేని అంబేద్కర్ రాసిన రాజ్యాంగం



**నెల్లూరు సెప్టెంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** ఆంధ్ర రాష్ట్రంలో బిఆర్ అంబేద్కర్ ం చించిన రాజ్యాంగం అమలులో లేదని తెలుగుదేశం పార్టీ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి దుయ్యబట్టారు. శుక్రవారం రూరల్ ఎమ్మెల్యే కార్యాయంలో ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి 26 డివిజన్ల ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ శనివారం సాయంత్రం 7గంటల నుండి 7గంటల 5నిమిషాల వరకు చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ఆయనకు సంఘీభావంగా డివిజన్లలో ఎక్కడికక్కడ గంట మోగిస్తూ, శబ్దం చేస్తూ నిరసన తెలియచేయాలని ఆయన పిలుపునిచ్చారు. అక్టోబర్ 2న ఉదయం 9గంటల 30నిమిషాలకు గాంధీబొమ్మ కూడలి నుండి ఓ గాంధీమహాత్మా మీరు తెచ్చిన స్వాతంత్ర్యం ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడా కనిపించడం లేదంటూ శాంతియుత నిరసన ర్యాలీని చేస్తున్నట్లు ఆ ర్యాలీని విజయవంతం చేయాలని ఆయన కోరారు. జిల్లాలో ఉండే ముఖ్య నాయకులు అందరూర ఈ కార్యక్రమానికి హాజరు అవుతారన్నారు. పోలీసుల నిర్బంధాలను, నిషేధాజ్ఞలను లెక్క చేయకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పోలీసులు హౌస్ అరెస్టులు చేసినా అనేకసార్లు నా మంచితనంతో సహకరించా, నా మంచితనాన్ని అలుసుగా తీసుకోవద్దని శ్రీధర్‌రెడ్డి హెచ్చరించారు. 2024లో ఎన్నికల్లో జడ్జీలుగా ప్రజలు ఉంటూ ప్రజాకోర్టులో టీడీపీ, జనసేన పార్టీ కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కోటంరెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లాలో 10కి సీట్లు టీడీపీ, జనసేన కూటమి గెలిచి తీరుతుందన్నారు.

## యథేచ్ఛగా గ్రావెల్‌ని దోచుకుంటున్న నాయకులపై పిడి యాక్ట్ పెట్టి అరెస్ట్ చేయాలి



**కావలి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త** యథేచ్ఛగా గ్రావెల్‌ను దోచుకుంటున్న నాయకులపై పిడి యాక్ట్ పెట్టి అరెస్ట్ చేయాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. కావలి ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన జగనన్నకు చెబుదాం కార్యక్ర మంలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ కలిసి మల్లి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా మల్లి మాట్లాడారు. కావలి డివిజన్‌లో వందల ఎకరాల ప్రభుత్వ భూములను సర్వనాశనం చేస్తున్న గ్రావెల్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. వందల ఎకరాల పేదలకు దక్కాల్సిన భూములను గ్రావెల్ మాఫియా వారు ప్రభుత్వ కనుసన్నల్లో కోట్ల రూపాయలు గడిస్తున్నారన్నారు. ఆ భూములు ఎందుకు పనికిరాకుండా పోతున్నా య న్నారు. రుద్రకోటలో 150 ఎకరాలలో దాదాపు 15 మీటర్లు లోతున తవ్వేశారన్నారు. అలాగే ఆమలూరులో 200 ఎకరాలు దాకా గ్రావెల్ తవ్వకొని కోట్ల రూపాయలు గడించారన్నారు. కెకెగుంటలో దాదాపు 100 ఎకరాలు, ఇప్పుడు విమానాశ్రయ భూముల్లో కూడా గ్రావెల్ తీసుకునిపోతున్నారన్నారు. ఇదంతా అధికార పార్టీ అండతోనే జరుగుతుందని విమర్శించారు. దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాల వారికి దక్కాల్సిన ఆ భూములు మాఫియా వల్ల నాశనమైపోతున్నాయన్నారు. అవి గ్రామాలకు పక్కనే వుండటం వల్ల పశువులకు, మనుషులకు పనికిరాకుండా పోయి ప్రమాదకరంగా తయారయ్యాయన్నారు. ఈ విషయమై ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకునే నాధుడే లేడన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల సంఘానికి చెప్పినా పట్టించుకునే నాధుడే లేరని అధికారులు చెబుతున్నారని మరి ఎవరికి ఫిర్యాదు చేయాలని ఆయన ప్రశ్నించారు. వీటిపై సమగ్ర విచారణ జరిపించి మాఫియా ఆగడా లను అరికట్టి వారికి ఇచ్చే కోట్ల రూపాయల రాయితీలు వసూలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి విజయరత్నం, లక్ష్మినర్సు, మోహన్‌రావు, చౌటూరి వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిగుండాలలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం



కొండాపురం, సెప్టెంబరు 29 ప్రభాతవార్త కొండాపురం మండలంలోని గొట్టిగుండాల పంచాయతీలో శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఇన్ చార్జ్ మేకపాటి రాజగోపాల్‌రెడ్డి పాల్గొని ఇం టింటికి తిరిగి ప్రభుత్వం అందజేసిన సంక్షేమ పథకాల బుక్లెట్‌ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఆదుకుంటున్నారన్నారు.ప్రతి కుటుం బానికి సుమారు రెండు లక్షలపైన పథకాల ద్వారా లబ్ది చేకూరిందన్నారు. ఈ రోజు విజయవాడలో వాహన మిత్రులకు 10 వేల రూపాయలు అందజేసి ఆర్థిక భరోసా కల్పించారన్నారు. ఈ కార్యక్రమానికి తొలుత మేకపాటి రాజామోహన్‌రెడ్డికి వైసిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికి సన్మానించారు.మండల వైసిపి కన్వీనర్ చిమ్మిలి రవీంద్ర, స్థానిక ఎంపిటిసి వేమిరెడ్డి మల్లికార్జునరెడ్డి, సర్పంచ్ కొండలరావు, నల్లబోతు శ్రీనివాసులు, వసంతరావు, కమలాకర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 1 న చంద్రబాబు కోసం ప్రత్యేక పూజలు

దుత్తలూరు(వరికుంటపాడు),సెప్టెంబర్ 29,ప్రభాతవార్త : తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నుండి త్వరగా బయటపడాలనే ధ్యేయంతో 1 వ తేదిన ఆదివారం నర్రవాడ లోని వెంగమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు దుత్తలూరు మండల పార్టీ అధ్యక్షులు పేలపూడి వెంకటరత్నం తెలిపారు.ఈ కార్యక్రమానికి ఉదయగిరి మాజీ శాసన సభ్యులు ,పార్టీ ఇన్‌చార్జీ బొల్లినేని వెంకట రామారావు,మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి ,మాజీ జెడ్పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారన్నారు.కావున మండలంలోని తెలుగు దేశం పార్టీ నేతలు ,కార్యకర్తలు,అభిమానులు తరలివచ్చి కార్యాక్రమాన్ని విజయవంతం చేయాలనీ మండల పార్టీ అధ్యక్షులు పేలపూడి వెంకటరత్నం లు కోరారు.

## కనిగిరి రిజర్వాయర్‌లో కురుగొండను పర్యాటక కేంద్రగా తీర్చిదిద్దాలి



**బుచ్చి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** ప్రవాప ప్రభారీ వ్యవస్థలో భాగంగా బుచ్చిరెడ్డి పాళెం బిజెపి శక్తి కేంద్ర ప్రముఖులతో బిజెపి నేత పార్టీ అంతర్గత వ్యవహారలపై చరి ్చించారు. అనంతరం వవ్వేరు కొండాల మ్మ ఆల య వద్ద నుండి రిజర్వాయర్ మధ్యలో ఉన్న కురుకొండను మిడతల రమేష్ బిజెపి నాయకులు పరిశీ లిం చారు. కురుగొండను పర్యాటక కేంద్రంగా మార్చాలని కేంద్ర పర్యాటకశాఖామంత్రి కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లామని రమేష్ తెలిపారు జిల్లాలో వరి నాట్లు వేయవద్దని వ్యవసాయ జలవనరుల శాఖాధికారులు ప్రకటన చేయడం తొందరబాటు చర్య అని రమేష్ విమర్శించారు. ఒకే పంట సాగు చేసుకొని జీవించే రైతులు పంటలు వేయకపోతే కుటుంబపోషణ కష్టమౌతుందని అదికారులు చేసిన ప్రకటన అశాస్త్రీయంగా ఉందని విమర్శించారుబిజెపి నగర్ అద్యక్షులు రామిశెట్టి మోహన్‌బాబు, కాసా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## "నాభూమి-నాదేశం " అమృత కలశంతో ర్యాలీ




**కావలి సెప్టెంబర్ 29 ప్రభాత వార్త** దగదర్తి మండలంలోని నారాయణపురం ప్రాథమిక పాఠశాలలో " నాభూమి-నాదేశం " కార్యక్రమం లో భాగంగా అమృత కలశంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చీదరాల చెన్నయ్య మాట్లాడుతు మనదేశం అగ్నిపునీత సీత, మనదేశం కరుణాంతరంగ మన భూమిలో ఎన్నో జీవనదులు, ఎన్నెన్నో వనమూలికలు, మరెన్నో విలువైన ఖనిజాలు నిక్షిప్తమై ఉన్న అమృత తుల్యమైన భరతావని అని స్పష్టం చేశారు. ప్రతి ఒక్క విద్యార్ది భరత మాత ముద్దుబిడ్డ కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తుమ్మల కల్పన, యూత్‌లీడర్ రామారావు, అంగన్‌వాడీ టీచర్స్ పేరెంట్స్ కమీటి సభ్యులు పాల్గొన్నారు.

## సంగంలో జగనన్న ఇళ్ల నిర్మాణాలు పరిశీలించిన డిఇ



**సంగం సెప్టెంబర్ 29 ప్రభాత వార్త** సంగంలో జగనన్న ఇండ్ల నిర్మాణాలను హౌసింగ్ డిఇ శ్రీహరిగోపాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జగనన్న ఇండ్ల నిర్మాణాంలో నాణ్యత లేకుండా రాజీ పడకుండా నిర్మాణాలు చేపడుతు న్నట్లు ఆమె తెలిపారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి నిరంతరం సమీక్షలు నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు. డిసెంబర్ నెలాఖరుకు ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో హౌసింగ్ ఏడి కరిముల్లా తదితరులున్నారు.

## గండిపాళెంలో మామట్టి-మాదేశం



**ఉదయగిరి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం గండిపాళెం గ్రామంలోని గుంటుపల్లి మాల కొండయ్య చౌదరి హైస్కూల్‌లో మామట్టి-మాదేశం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మాలకొండారెడ్డి మాట్లాడుతు పిఎం నరేంద్రమోదీ ప్రవేశపెట్టిన ఈకార్య క్ర మానికి దేశవ్యాప్తంగా మంచి స్పందన వచ్చిందని ప్రజలలో ముఖ్యంగా విద్యార్దులలో దేశభక్తి గురించి మన దేశ మట్టి గురించి విలువలను పెంపొందించుకునే విధంగా వారి ఆలోచనలను మార్చగలిగామని తెలిపారు. ఈకార్యక్రమానికి గండిపాళెం ఉపసర్పంచ్ గొల్లపల్లి కల్పన, వైసిపి నాయకులు రాపల్లి తిరుపతి, స్కూల్ కమీటి సభ్యులు షేక్ రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## అమరులైన అమరవీరుల కోసం మట్టి సేకరణ




**కావలి రూరల్, సెప్టెంబరు 29 ప్రభా తవార్త** భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు దేశం కోసం పోరాడిన అమరవీరుల కోసం మట్టి సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పలువురు తెలిపారు. కావలి రూరల్ మండలం సర్వాయపాలెంలో కావలి మండల అభివృద్ధి అధికారి ఎ.వి.కృష్ణమోహన్‌రావు, హైస్కూ ల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, రాజకీయ నాయకులు, గ్రామస్తులు, విద్యార్థిని, విద్యార్థులతో కలిసి శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం మొత్తం మీద దాదాపు 750 ప్రాంతాల నుండి మట్టిని సేకరించి ఢిల్లీలోని అమరవీరుల స్థూపం వద్దకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు. అనంతరం సేకరించిన మట్టిని కావలి ఎఆర్‌సికి పంపారు.

## ముగిసిన స్కూల్‌గేమ్స్ క్రీడాజట్ల ఎంపికలు



**నెల్లూరు, సెప్టెంబరు29 ప్రభాతవార్త-విద్య** జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి క్రీడాప్రాంగణంలో గత నాలుగురోజులుగా నిర్వహిస్తున్న జిల్లా స్థాయి బాల బాలికల అండర్-14, అండర్17 క్రీడా జట్ల ఎంపికలు శుక్రవారంతో ముగిసాయి. చివరిరోజు ఆర్చరీ, స్కేటింగ్, సెపక్‌తక్రా, రైఫిల్‌షూటింగ్, యోగా, తదితర వాటిలో పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారిని జిల్లా జట్లకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతు గత నాలుగురోజులుగా నిర్వహిస్తున్న ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా వందలమంది విద్యార్ధుల్లు పోటీల్లో పాల్గొనటం జరిగిందన్నారు. ఈ పోటీలు విజయవంతం చేసేందుకు కృషిచేసిన సెట్నెల్ సిఈఓ నాగరాజకుమారికి, జిల్లా విద్యాశాఖ అధికారిని గంగా భవానికి, చీఫ్‌కోచ్ ఆర్‌కె యతిరాజ్‌కి మిగిలిన శాఖల అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్ష్య కార్యదర్శులు ఎన్.ప్రభాకర్‌రెడ్డి, పి.థామస్ పీటర కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాసులు, వేణుగోపాల్, ఎన్.విజయ, తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ నైపుణ్యాన్ని ప్రదర్శించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

**నెల్లూరు, సెప్టెంబరు29 ప్రభాతవార్త-విద్య** నెక్స్ ఫ్లోరర్స్ ఆధ్వర్యంలో నగరంలో నిర్వహించిన కార్నివాల్‌లో వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 108మంది ప్రతిభావంతులైన విద్యార్ధులు స్టెమ్స్(సై న్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్) రంగాల్లో వారివారి వినూత్నమైన శాస్త్రీయనైపుణ్యాని ప్రదర్శించారు. వందలమంది విద్యార్ధులుచేసిన మెడెల్స్‌నుండి 43ప్రాజెక్టులకు ఉత్తమంగా ఎంపిక చేసి నిర్వాహకులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా న ఎక్స్‌ప్లోరర్స్ నిర్వాహకులు మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్ధులకు ప్రతిభకు కొరవ లేదని, వారికి కవాల్సిన చేయూతను ఇస్తే వారు చూపే ప్రతిభ యావత్‌దేశాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తుందన్నారు. దీనినే తమ సంస్థ ప్రభుత్వ పాఠశాలల విద్యార్ధులకు అందించటం జరిగిందన్నారు. యునైటెడ్ సుస్థిర అభివృద్ది లక్ష్యాలను దృష్టిలో ఉంచుకుని గ్లోబల్ సవాల్లను అర్ధంచేసుకోవటం, నావిగేట్ చేయటం, ఆయా సమస్యలను పరిష్కరించటం ద్వారా పిల్లలకు ప్రయోజనం చేకూరుస్తున్నామన్నారు. అనుభవ పూర్వక అభ్యాసం , దానిని వినియోగించుకుని విద్యార్ధులు అభివృద్ది చెందుతున్నారని తెలిపారు. స్టెమ్ విద్యా విధానం వలన విద్యార్ధుల్లో ఆలోచనల తీరు మారుతుందన్నారు. భావి తరాల్లో శాస్త్రవేత్తలను తయారుచేయటం ఎంతో అవసరమన్నారు. స్మైల్ ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, కేరళ తదితర రాష్ట్రాల్లోని 203 పాఠశాలోల అమలు చేస్తుందన్నారు 6,7 అకడమిక్ గ్రేడ్స్‌లోని 10నుండి 12 సంవత్సరాల వయస్సు ఉన్న 25000 వేల మంది విద్యార్ధులకు ప్రయోజనం కలిగిస్తుందన్నారు. ఈ జిల్లా స్థాయి కార్నివాల్‌లో కెఐఎస్‌ఆర్, బివిఎస్, నారాయణరెడ్డి పేట పాఠశాలల విద్యార్ధులు ప్రదర్శించిన మెడెల్స్ అందరికి ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబునాయుడు బయటకి వచ్చే వరకు దీక్షలు కొనసాగిస్తాం



**కావలి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త** నారా చంద్రబాబునాయుడు జైలు నుండి బయటకి వచ్చేంత వరకు దీక్షలు కొనసాగిస్తామని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మాలేపాటి ఆధ్వర్యంలో కావలి టిడిపి కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు శుక్రవారం నాటికి 16వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలో టిడిపి పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి మాలేపాటి కూర్చున్నారు. ఈ సందర్భంగా మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజలకు చేసిందేమిటో చెప్పాలని ప్రశ్నించారు. పేద ప్రజలను అంధకారంలోకి నెట్టిన ఏకైక ప్రభుత్వం ఈ వైసిపి ప్రభుత్వమని ధ్వజమెత్తారు. ఈ రోజుకు చంద్రబాబునాయుడుని 21 రోజులుగా జైలులో వుంచారని తెలిపారు. ఆయన అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ తాము 16 రోజులుగా శాంతియుతంగా రిలేనిరాహారదీక్షలు చేస్తున్నామన్నారు. ఆయనకు జైలులో మంచి వసతులు కూడా కల్పించకుండా కక్ష సాధింపుతో ఈ ప్రభుత్వం వ్యవహరిస్తుందని విమర్శించారు. చంద్రబాబునాయుడు ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణా కార్యక్రమంలో అర్హత పొంది ఈ రోజు లక్షల మంది ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. నెల్లూరులో, కావలి పట్టణంలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు యధాతథంగా ఇప్పటికి కొనసాగుతున్నాయని తెలిపారు. ఇంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన చంద్రబాబునాయుడుని అక్రమ అరెస్ట్ చేయించడం దుర్మార్గమన్నారు. ఇటువంటి కక్ష సాధింపు సియంని రాష్ట్ర ప్రజలు ఇప్పటి వరకు చూడలేదని ఇకపై కూడా చూడబోరన్నారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను ప్రజలందరూ గమనిస్తున్నారని రాబోయే 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించడం ఖాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, బొట్లగుంట శ్రీహరినాయుడు, మండవ వెంకట్రావు, తటవర్తి వాసు, జ్యోతిబాబురావు, ఆవుల రామకృష్ణ, గుత్తికొండ కిషోర్‌బాబు, మంచాల ప్రసాద్, దావులూరి దేవకుమార్, చవల రామకృష్ణ, కుంకు హరిబాబు, భవాని, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30 వ తేది జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం

**ఉదయగిరి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం శకునాలపల్లి సచివాలయం పరిధిలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన భూ రీసర్వే కార్యక్రమంలో బాగంగా జగనన్న భూ హక్కు పత్రాలను సర్పంచ్ కల్లూరు వెంకటేశ్వర్లురెడ్డి చేతుల మీదుగావిఆర్‌ఓ అనూషా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతు శకునాలపల్లి సచివాలయం విలేజి క్లీనిక్ సెంటర్ వద్ద 30 వ తేది శనివారం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని జరుపుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఉదయగిరి నియోజకర్గ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి హాజరౌతున్నారని అన్నారు. అంతే కాకుండా ఉదయగిరి జడ్‌పిటిసి మండలాద్యక్షులు ,మండల కన్వీనర్లు, ఎంపిటిసిలు, సర ్పంచ్‌లు, జెసిఎస్ అద్యక్షులు, వైఎస్‌ఆర్‌సిపి ముఖ్యనాయకులు, సచివాలయం సిబ్బంది, వాలింటరీలు, గృహసారదులు ఈకార్యక్రమంలో పాలుపంచుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో భాగంగా 5 మంది స్పెషలిస్టు డాక్టర్లు హాజరౌతారని అన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారు బాలింతలు కంటి సమస్యలు, ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్న వారు తప్పనిసరిగా ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష సద్వినియోగం చేసుకోండి

**అనుమసముద్రంపేట, సెప్టెంబర్29, ప్రభాతవార్త:** ఏఎస్‌పేట మండల కేంద్రంలో బిట్ టు సచివాలయం పరిధిలో ఉన్న 15క్లస్టర్లలో ఉన్న వివిధరకాల వ్యాధులు కలిగిన ప్రనజలకు ప్రత్యేక వైద్యపరిక్షలు నిర్వహించి మందులు అందజేస్తారని వైద్యాధికారిణి మంజులమ్మ తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా మొదటిసారి ఏఎస్‌పేట బిట్-2 క్లస్టర్‌లో ప్రత్యేక మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ ఎం.భాస్కర్ తెలిపారు. ఈ శిబిరంలో స్థానిక వైద్యులతోపాటు స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొంటారని తెలిపారు. చిన్న పిల్లల వైద్యులు , సాధారణ వ్యాధుల పరిక్షలు నిర్వహించే వైద్యులు పాల్గొంటారన్నారు. ఏఎస్‌పేట, చిరమన ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో పనిచేస్తున్న వైద్యులు మంజులమ్మ , జ్యోతిరాణి పాల్గొంటారని రోగులను పరిక్షిస్తారన్నారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృషజ్జ పెట్టిందని పల్లెల్లో కార్పోరేట్ స్థాయి వైద్యం అందించాలన్నదే ధ్యేయంగా పనిచేస్తూ ప్రతి సచివాలయం పరిధిలో ఒక ఆరోగ్య క్లినిక్ నిర్మిస్తుందని ఎంపిడిఓ తెలిపారు. వ ఐదాయధికారిణి మంజులమ్మ మాటాలడుతూ 14రకాల ఆరోగ్య పరిక్షలు నిర్వహిస్తారని 105రకాల మందులు అందుబాటులో ఉంటాయన్నారు. వైఎస్‌ఆర్ ఆరోగ్య పథకం గురించి ప్రజలకు వివరించి ఆ పథకం ద్వారా అందే సౌకర్యాల గురించి ప్రజలకు వివరిస్తారన్నారు. జగననన కంటి వెలు గు పథకాన్ని సైతం ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఇఓపిఆర్‌డి , పంచాయతీ కార్యదర్శి యస్దానిబాషా, సర్ప ంచ్ , వైసిపి నాయకులు షేక్ జిలానీబాషా, సిహెచ్‌ఓ దేవసేనమ్మ, హెచ్‌వికుమారి, సూపర్‌వైజర్ , హెల్త్ అసిస్టెంట్లు, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టు కరపత్రాల పంపిణీ



**నెల్లూరు సెప్టెంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** తెలుగు దేశం పార్టీ మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా ఎలా అరెస్టు చేశారో కరపత్రాల రూపంలో ఇంటింటికి తిరుగుతూ 15వ డివిజనుకి చెందిన మాజీ కార్పొరేటర్ అంచూరు జానకి, అంచూరు శ్రీనివాసులు నాయుడులు వివరించారు. శుక్రవారం నగరంలోని 15వ డివిజనులో మాజీ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాలతో, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి సూచనలతో బాబుతోనేను కార్యక్రమంలో చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ప్రతి ఇంటికి వెళ్ళి జానకి, శ్రీనివాసులు నాయుడులు కరపత్రాలను అందచేస్తూ, కరపత్రంలో ఉండే ఫోను నంబర్‌కి మిస్సుడు కాల్‌ను దగ్గర ఉండి చేయించారు. ఆకుల హనుమంతురావు, చౌదరి, నలిశెట్టి శ్రీనివాసులు, నరేంద్ర, దశరథరామయ్య, పార్థు, మాదవ్, శశి, మురళి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## 101 కొబ్బరికాయలతో చంద్రబాబుకి దిష్టి తీసిన ధర్మవరం




**నెల్లూరు సెప్టెంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దిష్టి తగలడంతో ఆయన జైలు పాలయ్యాడని, ఆ దిష్టి తొలిగిపోయి వెంటనే జైలు నుంచి విడుదలవ్వాలని చంద్రబాబు ఉన్న ఫ్లెక్సీకి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు 101 కొబ్బరికాయలతో దిష్టి తీసి కొట్టారు. ఈ శుక్రవారం నగరంలోని 47వ డివిజను ఇన్‌చార్జ్ డాక్టర్ ధర్మవరం గణేష్‌కుమార్ అధ్యక్షతన జరిగిన బాబుతో నేను కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ యువతలో నైపుణ్యాన్ని పెంపొందించి వారికి ఉద్యోగావకాశాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో చంద్రబాబు అనేక దేశాల్లో పర్యటించి ఈ స్కిల్ డెవలప్‌మెంటు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 42 స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలను ఏర్పాటు చేయించి, 2లక్షలమందికి పైగా శిక్షణ ఇప్పించారన్నారు. దాంతో 70వేల మందికిపైగా ఉద్యోగాలు వచ్చాయని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో న్యాయస్థానం కనుమరుగైందన్నారు. లోకేష్ అక్రమ అరెస్టును ముక్తకంఠంతో ఖండిస్తున్నామన్నారు. 2024లో చంద్రబాబు సీఎం అవడం ఖాయమన్నారు. త్వరలోనే వైసీపీకి ప్రజలు రాజకీయ సమాధి కట్టడం ఖాయమని ధర్మవరం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిద్ధకళాచారి, ఎనిక్కపాటి చెంగయ్య, కేసీ భాస్కర్, ఏ చంద్ర, కోటపాటి రాజ, పూంగవరం శివ, సుధా, వీరమల్లు చంద్ర, పవిత్ర, పద్మాబాయి, వజ్రావతమ్మ, సరోజనమ్మ, సీమకుర్తి వెంకటేశ్వర్లు, మన్నార్ స్వామి, నాగార్జున, సురేష్‌గణేషమ్, తరుణ్‌కుమార్, ఆర్కాట్ శ్రీనివాసులు, కంచి కృష్ణ, సాయిక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనేతాజి స్కూల్‌లో మేరిమట్టి-మేరి దేశ్



**బుచ్చి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని శ్రీనేతాజి పబ్లిక్ స్కూల్‌లో మేరిమట్టి-మేరి దేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంఇఓ దిలీప్‌కుమార్ ,అపస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీదర్ పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో భాగంగా విద్యార్దులు ప్రతి ఇంటినుండి మట్టిని ధాన్యాన్ని స్వేకరించి వారికి అందజేశారు. ఈకార్య క్రమం గురించి అతిధులు విద్యార్దు లకు వివరించారు. కరస్పాండెంట్ ఎస్. లక్ష్మీ, మల్లేశ్వర్‌రెడ్డి ఉపాధ్యాయులు, విద్యార్దులు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను విజయవంతం చేయాలి




**కోవూరు, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** కోవూరు మండలం మోడెగుంట గ్రామంలో శనివారం నిర్వహించ నున్న జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని సమిష్టి కృషితో విజయవంతం చేసేలా ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్ర వారం ఇనమడుగు ప్రాథమిక కేంద్రం పరిధిలోని వైద్య ఆరోగ్య సిబ్బందితో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఇటువంటి మంచి అవకాశాన్ని ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా వారిలో అవగాహన పెంచాలన్నారు. ఈ శిబిరంలో గైనకాలజిస్ట్ చిన్న పిల్లల వైద్య నిపుణులు , ఆప్తమాలజిస్ట్, జనరల్ ఫిజీషియన్‌లు ఉంటారని, వారు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రికి పంపడం జరుగుతుందన్నారు. ప్రతి ఆరోగ్య సిబ్బంది వారికి కేటాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఇనమడుగు వైద్యుడు డాక్టర్ రవిబాబు మాట్లాడుతూ ఇటీవల పడుగుపాడులో ఈ జగనన్న ఆరోగ్య సురక్ష మోడల్ క్యాంపును విజయవంతం చేయడం జరిగిందని, అదే స్ఫూర్తిని తీసుకుని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో రహీమ్ ఉన్నారు.

## రుణాల రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని పొదుపు సంఘాల్లో ఇంకా సభ్యులుగా లేని వారిని గుర్తించి అటువంటి వారిని సంఘాల్లో చేర్పించేలా పొదుపు సంఘాల అధ్యక్షులు, వీవోఏలు ప్రత్యేక దృష్టి పెట్టాలని సంఘమిత్ర ఏపీఎం వెంకటస్వామి తెలిపారు. కోవూరులోని సంఘమిత్ర కార్యాలయంలో శుక్రవారం ఈసీ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు గ్రూ పులు తీసుకున్న అన్ని రకాల రుణాలు నూరు శాతం రికవరీ ఉండాలన్నారు. మహిళలను వ్యాపారవేత్తలుగా మార్చి వారి జీవనోపాధిని కల్పించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పొదుపు గ్రూపులు బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకునే సమయంలో ఎవరికి కూడా ఎటువంటి నగదు ఇవ్వరాదన్నారు. జగనన్న కాలనీల్లో గృహా లు మంజూరైన పొదుపు గ్రూపు మహిళలకు రుణ సౌకర్యం కల్పించేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ సమీక్షలో సంఘమిత్ర కార్యదర్శి ధనమ్మ, వెలుగు సీసీలు రాజశేఖర్, రాము, సౌరి, వసంత, తదితరులు ఉన్నారు.

## డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ సేవలు నిరుపమానం



**కోవూరు, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** వ్యవసాయ రంగంలో డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ చేసిన సేవలు నిరుపమానం అని, అటువంటి వారిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీపీ లక్ష్మీప్రసూన అన్నారు. కోవూరు మండలం నేతాజీ నగర్‌లోని వైకేఆర్‌అండ్‌కే డిగ్రీ కళాశాలలో డాక్టర్ స్వామినాథన్ మృతికి సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరిత విప్లవంలో ప్రధాన పాత్ర పోషించిన భారతదేశం గర్వించదగిన ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త పద్మశ్రీ డాక్టర్ స్వామినాథన్ అన్నారు. వ్యవసాయ రంగంలో అనేక సంస్థలను తీసుకురావడమే కాకుండా అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను సృష్టించి ఆహార కొరత తీర్చిన మానవతావాది అయనే అన్నారు. వ్యవసాయ రంగంలో ఆయన చేసిన కృషికి ఎన్నో అవార్డులు కూడా పొందారన్నారు. కొవ్వొత్తులు వెలిగించి ఆయన మృతికి సంతాపాన్ని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్‌ప్రసాద్, జంతుశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ లావణ్య, వృక్షశాస్త్ర అధ్యాపకులు ఎం. జాన్‌పాల్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మధు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## 10వ తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించాలి



**కోవూరు, సెప్టెంబరు 29 ప్రభాతవార్త :** సాంఘిక సంక్షేమ పదవ తరగతి విద్యార్థులు ఉన్న వసతి గృహాల్లో రానున్న 10వ తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధించేలా సంబంధిత సంక్షేమాధి . కారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఏఎస్ డబ్ల్యూ తిరుపతయ్య అన్నారు. కోవూరులోని ఏఎస్‌డబ్ల్యూ కార్యాలయంలో శుక్రవారం ఏఎస్ డబ్ల్యూ పరిధిలోని కోవూరు, ఇందుకూరుపేట తోటపల్లిగూడూరు సంక్షేమాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మెనూను సక్రమంగా అమలు చేసేలా ప్రతి సంక్షేమాధికారి చొరవ తీసుకోవాలన్నారు. ప్రస్తుతం వర్షాకాల సీజన్ ప్రారంభమైన దృష్ట్యా వసతి గృ హాలు పరిసరాలు శుభ్రంగా ఉంచుకునేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ పట్ల ఈ సీజన్‌లో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన సంక్షేమాధికారి వారీగా ప్రగతిపై సమీక్షించారు. మూడు మండలాలకు సంబంధించిన సంక్షేమాధికారులు వెంకట్రావు, వెంకటయ్య, నాగరాజు, రాంబాబు, పద్మ, సుప్రజ, కార్యాలయ పర్య వేక్షకులు దయాకర్, తదితరులు ఉన్నారు.

## రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే



కోవూరు, సెప్టెంబరు 29 ప్రభాతవార్త : రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి వస్తున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక వైసీపీ ప్రభుత్వం స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును జైలుకు పంపేలా చేసిందని, ఆయన కడిగిన ముత్యంలా బయటకు వస్తారని మాజీ ఎమ్మెల్యే పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. కోవూరులోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహ సమీపంలో గత 17 రోజులుగా చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ఇందుకూరుపేటకు చెందిన నాయకులు, కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు. వీరందరికి నిమ్మరసం ఇచ్చి పోలంరెడ్డి దీక్ష విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రజానీకం ఈ వైసీపీ పాలనకు చరమగీతం పాడేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కేవలం తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తట్టుకోలేక దొంగ కేసులను బనాయించారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నా ఈ ప్రభుత్వానికి కనువిప్పు లేదన్నారు. కేవలం ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ రాష్ట్రాన్ని తిరోగమనం వైపు ఈ ముఖ్యమంత్రి తీసుకెళ్లారన్నారు. ఈ ప్రభుత్వం కక్ష సాధింపు ధోరణిగా వ్యవహరిస్తూ నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతున్న కేసుకు సంబంధించి ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేయడం ఎంతవరకు సబబన్నారు. ప్రజల్లో టీడీపీకి వస్తున్న ఆదరణను చూసి ఓర్చుకోలేక ప్రభుత్వం ఇటువంటి కార్యక్రమానికి పూనుకోవడం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితిలో కూడా చంద్రబాబు నాయుడు తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు శాంతియుతంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేవలం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన పైశాచిక ఆనందం కోసం రాష్ట్రాన్ని బలి చేస్తున్నారన్నారు ప్రభుత్వం ఎన్ని కార్యమ్రాలు చేపట్టినా రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు టీడీపీ నేతలు లేగుంటపాడు సర్పంచ్ రాజగోపా ల్‌రెడ్డి, మల్లారెడ్డి, బాలరవి, నాటకరాణి వెంకట్, వీరేంద్రనాయుడు, గోవిందు, శ్యామ్, సీహెచ్ పెంచలయ్య,, చెంచు కిషోర్, ప్రసాద్ వెంకటేశ్వర్లు, పెద్దసంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ప్రజల ఆరోగ్యానికి భరోసా



**వరికుంటపాడు, సెప్టెంబర్ 29, ప్రభాతవార్త :** జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం భరోసా కల్పిస్తుందనీ కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక అన్నా రు. మండలంలోని గణేశ్వరపురం సచివాలయం పరిధిలో శుక్రవారం జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక క్యాంపు ను ఆమె పరిశీలించారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలకు అవసరమైన వైద్య సేవలను అందించడం జరుగుతుందనీ ఆమె తెలిపారు.

**ప్రచారానికి ఆమడ దూరం :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యాక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ కార్యక్రమాన్ని చేపట్టగా ,వరికుంటపాడు మండలంలో మాత్రం అధికారులు ఆ కార్యాక్రమాన్ని ప్రజలకు చేరవేయడంలో విఫలమయ్యారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కనీసం డివిజన్ స్థాయి అధికారులు ఈ కార్యాక్రమాన్ని పర్యవేక్షించడానికి మండలంలో పర్యటించినప్పటికి ఆ విషయం ను సైతం గోప్యం గా ఉంచడం వెనుక అధికారులు ఈ కార్యాక్రమాన్ని ఏ మాత్రం విజయవంతం చేస్తున్నారో అర్థం కానీ పరిస్థితి నెలకొంది. కనీసం సబ్ కలెక్టర్ మండలంలో పర్యటించిన సమాచారాన్ని గోప్యత పాటించడం ,అధికారులు సైతం ఈ కార్యాక్రమము అమలు పై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం ...ఏది ఏమైన ప్రభుత్వం చేపట్టిన కార్యాక్రమాన్ని ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వ అధికారులు ఉదాసీనత పాటించడం వెనుక దాగి ఉన్న ఉదాసీనత ఏమిటో అర్థం కానీ పరిస్థితి నెలకొంది ......రెండూ గ్రామాల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహించిన అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ షెడ్యూలును బయట ప్రపంచానికి తెలుపడం, అధికారులు తీరును ఎండగడుతుంది. పై కార్యాక్రమములో డిఎల్‌డిఓ, మండల కార్యక్రమ ప్రత్యేకాధికారి పద్మజా, ఎంపిడిఓ శ్రీదేవి, ఇన్‌చార్జీ తహాశీల్దార్ నేలపాటి మల్లికార్జున, పంచాయతీ కార్యదర్శి సమీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధీ హామి టార్గెట్‌లు పూర్తి చేయండి



**ఉదయగిరి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని శక్తి భవనంలో ఏపిడి సుజాత అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఉపాధీ హామి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ప్రభుత్వం సూచించిన టార్గెట్‌లను పూర్తి చేయాలంటే ప్రతి ఒక్కరు తప్పకుండా గ్రామ సందర్శన చేయాలని ఆమె సూచించారు. పారదర్శకంగా జవాబుదారి తనంగా ఈ పథకాన్ని క్షేత్రస్థా యిలో ముందుకు తీసుకొని వెళ్లాలని అన్నారు. నిర్దేంచిన కొలతల ప్రకారం కూలీలతో పనులు చేయించాలని అదే విధంగా రోజువారి వేతనం 272 రూపాయాలు తగ్గకుండా చూడాలని కోరారు. 2024 సంవత్సరానికి గాను లేబర్ బడ్జెట్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. కొత్తగా ఎంపిక చేసిన పనుల అంచనాలను జిల్లా ఉన్నతా ధికారులకు సమర్పించాలని అన్నారు. ఎస్‌సి,ఎస్‌టి కులాల వారికి అదిక ప్రాధాన్యత నిస్తు సంవత్సరానికి 150రోజుల పనిదినాలను కల్పించే బాధ్యత సిబ్బందిపై ఉందని తెలిపారు. ఎప్‌ఎటి ,ఎఇసి,ఎపిఒ, అందరు కలిసి సంయుక్తగా పనులు నిర్వహించాలని కోరారు. అక్టోబర్ మొదటి వారంలో ఆడిట్ ఉన్నందున రికార్డుల న్ని సక్రమంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఇసిబి శ్రీనివాసులు,ఎపిఒ శ్రీనివాసు లు,టెక్నికల్ అసిస్టెంట్స్ ,ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గోన్నారు. అనంతరం ఉదయగిరి వైసిపి మండలా ధ్యక్షులు సిఎం ఓబుల్‌రెడ్డి తన సహచరులతో జిల్లా డ్వామా అడిషనల్ ప్రాజక్టు డైరక్టర్ సుజాతను ఘనంగా సన్మానించారు.

## పిహెచ్‌సిని తనిఖీ చేసిన డిఎల్‌ఎటివో

**బిట్రగుంట, సెప్టెంబరు 29, ప్రభాతవార్త** బోగోలు మండలం కోవూరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం డిఎల్‌ఎటివో ఎస్.కె.ఖాదర్‌వలి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిహెచ్‌సిలోని ల్యాబ్‌లో టిబి, లెప్రసీ కేసుల గురించి పరిశీలించారు. ఇందుకు సంబంధించి పలు సూచనలు ఆయన చేశారు. ఈ నెల 30 నుండి నెల రోజుల పాటు జరగనున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ ఏర్పాట్లను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో డ్రైడే సందర్భంగా చేపడుతున్న కార్యక్రమాలను కూడా పరిశీలించారు. ఆయన వెంట పిహెచ్‌సి వైద్యాధికారులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ సీమాతబాసు, డాక్టర్ ఎస్.నిత్య ప్రశాంతి తదితరులు వున్నారు.

## చంద్రబాబు అరెస్టు రాజకీయ కక్షే



**నెల్లూరు సెప్టెంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రి జైలులో ఉ న్న విషయం విధితమే. ఈ తరుణంలో మాజీమంత్రి పొంగూరు నారాయణ, చంద్రబాబునాయుడుని శుక్ర వారం జైలులో కలిశారు. ఈ సందర్భంగా నారాయణ విలేఖరులతో మాట్లాడుతూ మరో ఆరునెలల్లో ఎన్నికలు వస్తున్నాయనే ఆలోచనతోనే చంద్రబాబుని అరెస్టు చేయించారని ఆరోపించారు. ఇది కేవలం రాజ కీయ కక్షేనన్నారు. స్కిల్ డెవలప్‌మెంటులో ఎలాంటి అవినీతి, దోపిడీకి తావు లేదన్నారు. ఇది వాస్తవమని ప్రజలకు ఈ విషయం తెలుసన్నారు. 2024లో వైసీపీకి ప్రజలే బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని నారా యణ వెల్లడించారు. రింగ్ రోడ్డులో 40సెంట్లు నా సొంత స్థలమే పోయిందని పొంగూరు వాపోయారు. అదే ఏడు కోట్లు విలువ చేస్తుందని వివరించారు. నా స్థలమే పోతేపోయిందని వదిలేసుకుంటే అందులో నేను అవినీతి చేశాననడంలో అర్ధం లేదన్నారు. న్యాయస్థానాలు ఉన్నాయని, అవన్నీ కూడా కోర్టులోనే వాస్తవాలు తేలుతాయని వ్యాఖ్యానించారు.

## తక్కువ ఖర్చుతోనే గుండె పరీక్షలు



**నెల్లూరు సెప్టెంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** మెడికవర్ ఆసుపత్రి ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా గుండె సంబంధిత పరీక్షలను అతి తక్కువ ఖర్చుతోనే చేస్తున్నట్లు ఆ ఆసుపత్రి వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మెడికవర్ గుండె దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆ ఆసుపత్రి సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ విజయ్ అమర్నాథ్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డిలు కేకు కట్ చేశారు. అతి తక్కువ ఖర్చుతో గుండె సమస్యల పరీక్షలను చేసే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండెపోటు వచ్చినపుడు రోగికి ఎలా సిపిఆర్ చేయాలో శిక్షణ ఇచ్చారు. ఆకస్మిక కార్డియాక్ డెత్ కారణంగా భారతదేశంలో ప్రతి ఏడాది సుమారు 6లక్షలమంది మరణిస్తున్నారని, వీరిలో ఎక్కువమంది 50 ఏళ్ళ కంటే తక్కువ వయస్సు ఉన్నావారేనన్నారు. మారుతున్న జీవనశైలి కారణంగా రోజురోజుకు గుండె సంబంధిత సమస్యలు పెరిగిపోతున్నాయన్నారు. ఆకస్మికంగా గుండెపోటు మరణాలు సంభవించకుండా, ప్రాణాలు కోల్పోకుండా మెడికవర్ ఆధ్వర్యంలో సిపిఆర్ ద్వారా ప్రాణాలను కాపాడేందుకు దేశవ్యాప్తంగా తమ ఆసుపత్రి ద్వారా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థులు, రెసిడెన్షియల్ సొసైటీలు, ప్రభుత్వ కార్యాలయాలు, పోలీసుస్టేషన్లలు తదితర చోట్ల సిపిఆర్ ఎలా చేయాలో శిక్షణ ఇస్తున్నామన్నారు. అక్టోబర్ 31 నుండి తక్కువ ఖర్చుతోనే రూ.22వేల విలువ కలిగిన యాంజియోగ్రామ్ పరీక్షను కేవలం రూ.6,999కి, రూ.3వేలు విలువచేసే కార్డియాలజీ కన్సల్‌టెంట్, 2డి, ఏకో, ఈసిజి పరీక్షలకు కేవలం రూ. 599కే చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సదావకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంటర్ హెడ్ డాక్టర్ డాక్టర్ ధీరజ్‌రెడ్డి, డాక్టర్ కృష్ణచైతన్య, డాక్టర్ బాలకృష్ణ, డాక్టర్ లోకేశ్వ ర్‌రావు, డాక్టర్ జయరాం, డాక్టర్ రాంప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శేఖర్, హెచ్ఒడి, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎనెల్ ఆధ్వర్యంలో గుండె భద్రతపై అవగాహన ర్యాలీ



**నెల్లూరు సెప్టెంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** ప్రపంచ గుండెపోటు దినోత్సవం సందర్భంగా నగరంలోని మాగుంటలేవుట్‌లో ఉన్న ఎనెల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గుండె భద్రతపై భారీ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా గుండె వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వనంతోపు సెంటర్ నుండి మినిబైపాస్ రోడ్డులో ఉన్న ఎన్టీఆర్ పార్కు వరకు ఈ ర్యాలీ సాగింది. అనంతరం ఆ ఆసుపత్రి ఎండి కులారి నాగేంద్రప్రసాద్ మాట్లాడుతూ చిన్న వయస్సులోనే వారు కూడా గుండె జబ్బుల బారినపడుతున్నారన్నారు. మారుతున్న జీవనశైలిలో ఆహారపు అలవాట్లు ఇందుకు ప్రధాన కారణం అవుతున్నాయన్నారు. వాకింగ్ చేసే వారే కాకుండా రైతులు, ఉద్యోగులు కూడా గుండె వ్యాధులకు గురి అవుతూ మరణిస్తున్నారన్నారు. ఈ వ్యాధి బారినపడకుండా ఉండాలంటే సిగరెట్టు, మద్యపానం, పొగాకు ఉత్పత్తులను వాడకూడదన్నారు. ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, చిరుధాన్యాలను ఎక్కువ మోతాదులో తీసుకోవాలన్నారు. మాంసం, పాలు, కోడిగుడ్లు, జంక్ ఫుడ్స్‌ను పూర్తిగా తీసుకోకూడదన్నారు. కొవ్వు పధార్థాలను పూర్తిగా తినడం మానేయలన్నారు. అలాగే ప్రతి ఒక్కరు యోగా, వ్యాయామం, సైకిల్ తొక్కడం, కొంతసేపు వాకింగ్ చేస్తే చాలా వరకు గుండెపోటు బారినపడకుండా ఉండవచ్చన్నారు. ప్రతి ఒక్కరు 7 నుండి 8 గంటలపాటు ప్రతిరోజు తప్పనిసరిగా నిద్రపోతూ, మనస్సును ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా ఉండేలా చూసుకోవాలన్నారు. తద్వారా గుండెపోటు మరణాలను దాదాపు నియంత్రించవచ్చన్నారు. అనంతరం కులారి గుండెపోటు వచ్చిన వ్యక్తికి ప్రథమ చికిత్స, సిపిఆర్ ఎలా చేయాలని ప్రజలకు వివరించారు. ఈ ర్యాలీలో ఆ ఆసుపత్రి చైర్మన్ కుంకాల ధశరధ నాగేంద్రప్రసాద్, సూపరింటెండెంట్ ప్రణీత్, సెంటర్ హెడ్ రవికుమార్, పలమాల శ్రీహరి, ఆసుపత్రి సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాపై అవగాహన పెంచుకోవాలి



**కావలి రూరల్, సెప్టెంబరు 29 ప్రభాతవార్త** మూమెంట్ ఇండియా సూచనల మేంకు ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షురాలు షేక్ ఖాదర్‌బీ ఆధ్వర్యంలో కావలి ముసునూరులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం మానవ అక్రమ రవాణాపై విద్యార్థులకు అవగాహన కార్యక్ర మం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖాదర్‌బీ పాల్గొని మాట్లాడారు. మానవ అక్రమ రవాణా గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నైతిక విలువలు, బాల్య వివాహాలు, విద్య యొక్క ప్రాముఖ్యతను గురించి వివ రించారు. తల్లిదండ్రుల ముఖ్యపాత్ర, సమాజంలో ఆడ పిల్లల చదువుతో పాటు వాళ్ళను వాళ్లు రక్షించుకునే విధంగా అవగాహన కలిగి వుండాలని తెలిపారు. రవాణా, ప్రేమ పేరుతో, పెళ్లి పేరుతో, ఉద్యోగం పేరుతో రకరకాలుగా ప్రలోభాలు పెట్టి మానవ అక్రమ రవాణా చేయడం, వారి నుండి అవయవాలు తీసుకోవడం, వారిని వ్యభిచార గృహాలకు విక్రయించి సొమ్ము చేసుకోవడం జరుగుతుందని యువతీ యువకులకు అవ గాహన కల్పించడం జరిగిందని తెలిపారు. చట్టాలపై అవగాహన కలిగి వుండాలని తెలిపారు. అనంతరం మానవ అక్రమ రవాణాకు సంబంధించిన ప్లకార్డులను ప్రదర్శించారు. బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ డి.మంజులదేవి, స్వచ్ఛంద సంస్థల గౌరవాధ్యక్షులు షేక్ ఖాదర్‌బాషా, రాయపాటి దిలీప్‌కుమార్, జమీర్, ప్రసాదరావు,సురేంద్రసోమిశెట్టి బ్రహ్మయ్య, విద్యార్థినులు పాల్గొన్నారు.

## గుండె పరీక్షలపై నారాయణలో ప్రత్యేక ప్యాకేజీ



**నెల్లూరు సెప్టెంబర్ 29, ప్రభాతవార్త-వైద్యం** ప్రపంచ గుండెవ్యాధి దినోత్సవం సందర్భంగా నారాయణ ఆసుపత్రిలో గుండె సంబంధిత వ్యాధుల పరీక్షలపై అతి తక్కువ ఖర్చుతోనే పరీక్షలు చేస్తున్నట్లు ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ బి హరిప్రసాద్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం చింతారెడ్డిపాలెంలో ఉన్న నారాయణ ఆసుపత్రిలో వరల్డ్ హార్ట్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం పెంచలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఎక్కువమంది గుండెపోటు, బ్రెయిన్‌స్ట్రోక్, దయాబెటిస్, హైపర్‌టెన్షన్, క్యాన్సర్ ఈ ఐదు రకాల జబ్బులతోనే మరణి స్తున్నారని, ప్రతి ఒక్కరు రోజు కనీసం 30 నిమిషాలపాటు నడక, వ్యాయామం, యోగా లాంటివి చేయాలన్నారు. పొగాకు ఉత్పత్తుల జోలికి వెళ్ళకూడదన్నారు. రోజుకు కనీసం 8గంటలపాటు నిద్ర పోవాలన్నారు. అనంతరం నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ పి శ్రీనివాసులురెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్లు బి హరిప్రసాద్‌రెడ్డి, కార్డియాలజిస్ట్ ఎస్ రామ్‌కుమార్, కె తిలక్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ గుండె ఆరోగ్యవంతంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు ప్రత్యేకంగా కొంత సమయాన్ని కేటాయించాలన్నారు. సరైన ఆహారపు అలవాట్లుతోపాటు ముందస్తు వైద్య పరీక్షలు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. తమ ఆసుపత్రిలో గుండె సంబంధిత పరీక్షల కోసం అతి తక్కువ ఖర్చుతోనే హార్ట్ స్క్రీనింగ్, కార్డియాలజీ కన్సల్టేషన్‌తోపాటు, సిబిపి, ఆర్‌ఎఫ్‌టి, హెచ్‌బిఎ-1సి, టీఎస్‌హెచ్, లిపిడ్ ప్రొఫైల్, ఈసిజి, 2డి-ఏకో సహ రూ.4వేలు విలువచేసే పరీక్షలను కేవలం రూ.1200లకే అందిస్తున్నామన్నారు. ఇతర వివరాలకు 7331170063 నంబరుకు ఫోనులో సంప్రదించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఆ ఆసుపత్రి అదనపు మెడికల్ సూపరింటెండెంట్ ఆర్ హరీష్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ్‌కాంత్, సీనియర్ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ టిఆర్ ద్వారకానాథ్, ఏజీఎం ఏసి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు సంఘాలు ఆర్ధికంగా బలోపేతం కావాలి



**బుచ్చి సెప్టెంబర్ 29 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని ఇసుకపాళెం సమాఖ్య-1 సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ పాల్గోన్నారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతు సమాఖ్యనుండి నిర్వహిస్తున్న మొదటి సమావేశానికి రావడం ఇదేనని అన్నారు. ఈ సమాఖ్య లో ఉన్న మొత్తం సంఘాలు 30,వీటిలో వైఎస్‌ఆర్ ఆసరా సం ఘాలు 16,సున్నావడ్డి 9 సంఘాలని ఆమె పేర్కున్నారు. జగనన్నతోడు మొదలైన పథకాలు మెప్మాద్వారా సమాఖ్యకు రావడం జరిగిందని అన్నారు. సమాఖ్యను బాగా అభివృద్ది చేసుకొని మరింత గొప్పగా ఆర్థిక అభివృద్ధి చెందాలని మనస్పూర్తిగా కోరకుంటున్నాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిఎం లలిత, పొదుపు సిఇఒ నర్మదా, పొదుపు సంఘాల గ్రూప్ సభ్యులు పాల్గోన్నారు.

## రెండు లారీలు ఢీకొని ఒక వ్యక్తి మృతి



**కావలి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త** రెండు లారీలు ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన కావలి రూరల్ మండలం మద్దూరుపాడు హైవే బ్రిడ్జిపై శుక్రవారం జరిగింది. కావలి రూరల్ పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలావున్నాయి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గుడిపల్లిపాడు గ్రామానికి చెందిన రావినూతల కృష్ణమూర్తి లారీ డ్రైవర్‌గా పనిచే స్తున్నా డు. ఆయన చిరంజీవి, చెన్నకేశవులు అనే కూలీలను లారీలో భీమవరంకు తీసుకెళ్లి తిరిగి నెల్లూ రుకు వస్తు న్నారు. లారీ డ్రైవర్ కృష్ణమూర్తితో కలిసి క్యాబిన్ సీట్లో చిరంజీవి కూర్చోగా, చెన్నకేశవులు లారీ వెనుక కూర్చున్నాడు. శుక్రవారం తెల్లవారుజామున కావలి మద్దూరుపాడు హైవే బ్రిడ్జిపై ముందు వెళ్తున్న లారీ ఒక్కసారిగా స్లో అయ్యేసరికి వెనుక వస్తున్న లారీ డ్రైవర్ కృష్ణమూర్తి దానిని గమనించకుండా కంట్రోల్ చేసుకోలేక వేగంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో లారీ క్యాబిన్‌లో కూర్చున్న చిరంజీవికి బలమైన గాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. హైవే అంబులెన్స్‌లో కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు. కావలి రూరల్ ఎస్ఐ సుమన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## రూరల్ అభివృద్ధికి నిరంతర కృషి- ఎంపీ ఆదాల



**నెల్లూరు సిటీ, సెప్టెంబరు 29, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎంపీ రూరల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. 35వ డివి జన్ పొదలకూరు రోడ్డు సాయిరా అంగడి సెంటర్ సమీపంలో పైపు లైన్ వీధిలో అభివృద్ధి పనులకు స్థానిక డివిజన్ కార్పొరేటర్ యాకసిరి వాసంతి ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ 35వ డివిజన్ అభివృద్ధిపై స్థానిక కార్పొరేటర్ యాకసిరి వాసంతి ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల కోసం మరో రూ.50లక్షలు నిధులను మంజూరు చేస్తామని ఎంపీ తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా, సామా జికంగా ఉన్నత స్థాయికి చేర్చే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థిరమైన అడుగులు వేస్తున్నా రని ఎంపీ ఆదాల తెలిపారు. ప్రస్తుతం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లో రెండు కోట్ల నిధులతో అభివృద్ధి నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి గుర్తు చేశారు. రూరల్ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తుందన్నారు. విద్య, వైద్య రంగాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే ఒక జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి కొనియాడారు. ఆంధ్రప్రదేశ్‌లో కార్పొరేట్ విద్యకు ధీటుగా నేడు ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడుతున్నాయన్నారు. చిన్నారులను పాఠశాలలకు పంపించాలని, తద్వారా ఉన్నత చదువులకు పునాది వేయాలని సూచించారు. ఉన్నత విద్యాభ్యాసంతోనే కుటుంబం ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 35వ డివిజన్ కార్పొరేటర్ యాకసిరి వాసంతి, రాష్ట్ర వైసీపీ జాయింట్ సెక్రటరీ యాకసిరి శరత్చంద్ర, వైసీపీ జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు పాలకీర్తి రవికుమార్, కార్పొరేటర్లు ఒరిస్సా శ్రీనివాసులురెడ్డి, మూలే విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా వైసీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, కార్పొరేటర్ మొయిల్ల గౌరీ, రూరల్ మండలం జేసీఎస్ నాయకులు మొయిల్ల సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

## సీఐడీ ఆధ్వర్యంలో గిరిజనులకు చట్టాలపై అవగాహన




**తోటపల్లిగూడూరు, సెప్టెంబరు 29, ప్రభాతవార్త** మండలంలోని మల్లికార్జునపురం గిరిజన కాలనీలో శుక్రవారం ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి చట్టాలపై సీఐడీ విభాగం ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు సీఐడీఎస్పీఆర్ఓ కే.వేణుగోపాల్ అధ్యక్షతన నిర్వహించిన అవగాహన సమావేశంలో సీఐడీ డీఎస్పీ వీఎస్ రాంబాబు నెల్లూరు రూరల్ డీఎస్పీ పి.వీరాంజనేయరెడ్డి, ఐటీడీఏ పీవో డాక్టర్ రాషి స్పెషల్ పీపీసీఐడీకే చెన్నయ్య తమ తమ సందేశాలలో ప్రధానంగా గిరిజనులు చదువు వ్యక్తిగత బాధ్యత ప్రభుత్వ బాధ్యత తదితర విషయాలపై చట్టాలు వాటి ప్రయోజనాలు వివరించారు. గిరిజనులు ధైర్యంగా తమకు జరిగిన అన్యాయాన్ని పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసి న్యాయపరంగా పరిష్కరించుకోవచ్చని సూచించారు. తమ సంస్థ ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. జిల్లా గిరిజన సంఘం అధ్యక్షులు బీఎల్ శేఖర్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శ్రీనివాసులు, గిరిజన నేతలు సుబ్రహ్మణ్యం, ఇండ్ల రవి, తమ తమ సందేశాలలో గిరిజనులు వాస్తవంగా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రస్తావించారు. కేసుల విషయంలో పోలీసు స్టేషన్‌కు వచ్చే గిరిజనుల పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. సీఐడీ ఎస్ఐ జి.మానిష మాట్లాడుతూ తాను గిరిజన కమ్యూనిటీ నుంచి విద్య అభ్యసించి తమ కుటుంబం ఉన్నత స్థితిలో ఉందని గుర్తు చేశారు. ప్రధానంగా బాలికలు బాగా చదువుకొని ఉన్నత స్థితికి ఎదగాలని సూచించారు. ప్రతిభ కనపరిచిన ముగ్గురు మహిళలు బుజ్జమ్మ, అలేఖ్య, శారదలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ లావణ్య, ఎంపీడీఓ హేమలత, కృష్ణపట్నం సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్సై జంపాని కుమార్, సీఐడీ ఉద్యోగులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మంచి జీవన శైలితో గుండెపదిలం

**వింజమూరు,సెప్టెంబర్29,ప్రభాతవార్త:** నిత్యం వ్యాయామం , మంచి జీవన శైలి ద్వారా గుండెసంబంధిత సమస్యలకు దూరంగా ఉంటూ గుండెను పదిలంగా ఉంచుకోవచ్చని రిటైర్డ్ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ మాశిలామణి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మాశిలామణి చిన్నపిల్లల వైద్యశాలలో వరల్డ్ హార్ట్‌డేను పురస్కరించుకొని రోగులకు అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న వరల్డ్ హార్ట్‌డేను ప్రపంచవ్యాప్తంగా 2011నుండి నిర్వహిస్తున్నారన్నారు . ఈసందర్భంగా ప్రజలకు గుండెవ్యాధులపై అవగాహన కల్పించడం ద్వారా 50శాతం గుండెవ్యాధుల నుండి రక్షించడమే వరల్డ్ హార్ట్‌డే ప్రధాన ఉద్దేశమన్నారు. ప్రతిరోజు ఆహారంలో ఆకుకూరలు, చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. కనీసం రోజుకు 7గంటలు నిద్రపోవాలన్నారు. మానసిక వత్తిడికి గురికాకుండా యోగా, ధ్యానం చేయాలన్నారు. మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండాలన్నారు. సంవత్సరానికి ఒక్కసారి అయినా గుండెకుసంబంధించిన పరీక్షలు చేయించుకోవాలన్నారు. బిపి, షుగర్‌ను తగ్గించు కోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో గుండెవ్యాధులు చిన్న, పెద్ద తేడాలేకుండా వస్తున్నాయన్నారు. చిన్న పిల్లలు కూడా గుండె వ్యాధులతో మృతిచెందుతున్నారన్నారు. గుండెజబ్బులకు మన ఆహార అలవాట్లే ముఖ్య కారణమన్నారు. గుండెజబ్బులను ప్రభుత్వం తిరుపతిలోని పద్మావతి వైద్యశాలలో ఉచితంగాపరీక్షలు నిర్వహించి వైద్యసేవలు అందిస్తున్నా రన్నారు. పల్లె ప్రాంతాల్లో ఉండే ప్రజలు ఈ విషయాలను తెలుసుకొని వినియోగించుకోవాలన్నారు. ముఖ్యంగా పల్లెల్లో ఉండేవారికి గుండె జబ్బు రాదని, పట్టణాల్లోకి వారికే వస్తుందనే అపోహను విడనాడాలన్నారు. గుండెల్లో నొప్పిగా ఉన్నా, అధికంగా చమట పోస్తున్నా , కండరాలు పట్టివేస్తున్నట్లు ఉన్నా వెంటనే యాంజియోగ్రామ్ పరీక్ష నిర్వహించాలన్నారు. మంచి జీవన శైలితో ఆయుష్షును పెంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబు జైల్లో ఉన్నా రాష్ట్ర ప్రజల గురించే అడుగుతున్నారు



**చేజర్ల,సెప్టెంబర్29,ప్రభాతవార్త:** మాజీముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమంగా అరెస్ట్ అయి జైల్లో ఉన్నా రాష్ట్ర ప్రజల గురించే ఆలోచిస్తున్నారని మాజీ మంత్రి , వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి అక్రమ అరెస్ట్‌కు నిరసనగా మండల కేంద్రమైన చేజర్లలో శుక్రవారం భారీ ర్యాలీ నిర్వహించారు. చేజర్ల లోని బస్టాండ్ నుంచి రిలే నిరాహారదీక్ష వేదిక వద్దకు ఈ ర్యాలీసాగింది. మార్గమధ్యంలో స్వర్గీయ ఎన్‌టిఆర్, అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ర్యాలీ ముగించుకుని రిలే నిరాహారదీక్ష శిబిరం వద్దకు చేరుకున్న రామనారాయణరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబును పరామర్శించేందుకు జైలుకు వెళ్ళిన నాయకులతో ఆయన రాష్ట్ర ప్రజల బాగోగుల గురించి అడుగుతున్నారని వివరించారు. ఒక మంచి పనిజరిగే ముందు చెబు జరగడం పురాణాలన ఉంచి వస్తుదనానరు. పాలసముద్రం చిలికినప్పుడు ముందుగా కాలకూట విషం వచ్చిందని ఆతర్వాతమే అమృతం వచ్చిందన్నారు. అలాగే ఆంధ్ర రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం సాధించి ఒకమంచి పని జరగడం ఖాయమన్నారు. రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన సాగుతుందన్నారు. చంద్రబాబును తప్పుడు ఆరోపణలతో జైలుకు పంపడం జరిగిందని ఆరోపించారు. గాంధీ తెచ్చిన స్వాతంత్రం ఆంధ్రరాష్ట్రంలో లేదన్నారు. రాష్ట్రంలో స్వాతంత్ర్యం గొంతు నొక్కేస్తున్నారని , తెలుగుతల్లి గడ్డమీద తెలుగుతల్లి గొంతుపైకాలుపెట్టి నులిమేస్తుందన్నారు. ఈ విషయమై అక్టోబర్ 2న గాంధీజయంతి సందర్భంగా నెల్లూరు గాంధీబొమ్మ సెంటర్‌లో మహాత్మాగాంధికి విన్నవిస్తామన్నారు. గతంలో నిరసనలు అందరికీ ఆమోదయోగ్యమైన పంచాయతీ బస్టాండు, బహిరంగ ప్రదేశాల్లో నిర్వహించేవాళ్ళమన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వంలో పార్టీ నాయకులు, అభిమానుల సొంత స్థలాల్లో నిర్వహించుకోవాల్సి వస్తుందన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ సక్రమంగా జరిగిందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నియమించిన చైర్మెన్ పేర్కొన్నారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ని అదోగతిపాలు చేశారని విమర్శించారు. 42 సెంటర్లలో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లలో స్కిల్ డెవలంమెంట్ కింద కంప్యూటర్లు సాఫ్ట్‌వేర్‌లు ఏర్పాటు చేశామన్నారు. మంత్రి కాకాణికి సాఫ్ట్‌వేర్‌కి హార్డవేర్‌కి తేడా తెలియదన్నారు. అనంతరం నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి మాటలడుతూ చిన్న చిన్న కాంట్రాక్టర్లకు బిల్లులు అందడం లేదనానరు. అయితే పెద్ద కాంట్రాక్టర్లకు మాత్రం బిల్లులు టకటక వస్తున్నాయన్నారు. పెద్ద కాంట్రాక్టర్లు పార్టీ వైపు చూస్తారు కాబట్టి వారికి తొందరగా బిల్లులు మంజూరవుతా యన్నారు. వెంకటగిరి మాజీ శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోన్‌రెడ్డి చంద్రబాబు నాయుడిని అక్రమంగా అరెస్ట్ చేసిజైల్లో పెట్టారన్నారు. దీనికి సాక్షలు గానీ, ఎఫ్‌ఐఆర్‌కానీ లేదన్నారు. చంద్రబాబు, లోకేష్‌పాదయాత్రలను చూసి ఓర్వలేక దురుద్దేశంతో అరెస్ట్ చేశారనానరు. మాజీ ఎంపి పనబాక లక్ష్మి మాట్లడుతూ వైకాపా నాయకులు దొంగ ఓట్లను చేర్చడం , టిడిపి సానుభూతిపరుల ఓట్లను తీసేయడం చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కంభం విజ యరామిరెడ్డి, పాశం సునీల్‌కుమార్, ఆనం రంగమయూర్‌రెడ్డి, చేజర్ల మండల టిడిపి సీనియర్ నాయకులు రావి లక్ష్మీనంసారెడ్డి, వేలూరు కేశవచౌదరి, మోదేపల్లి పెంచలనాయుడు, అచ్చాల నారాయణరెడ్డి, చీర్ల వెంకటేశ్వర్లు, చీర్ల వెంకటయ్య, ఆముదం భగవాన్‌రెడ్డి, గుత్తా హజరత్‌నాయుడు, కొమ్మి వెంకటేశ్వర్లు , గొర్ల పెంచలయ్య నారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి , సోమవరపు హజరత్తయ్యా, తెలుగుదేశం , జనసేన , సిపిఎం, సిపిఐ జిలాల నాయకులు, కార్యకర్తలు, పవన్‌కళ్యాణ్, బాలకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

## 1నుండి పునఃప్రారంభం కానున్న వారాహియాత్రను విజయవంతంచేయండి

**-జనసేన-టిడిపిల కలయికను ప్రజలు స్వాగతిస్తున్నారు**

**-రానున్న ఎన్నికల్లో వైకాపా పతనం తథ్యం-జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌చెన్నారెడ్డి వెల్లడి**




**నెల్లూరు,సెప్టెంబరు29 ప్రభాతవార్త-విద్య** అక్టోబర్ 1నుండి తమ అధినేత వపన్‌కళ్యాణ్ పునఃప్రారంబించనున్న వారాహి యాత్రను అందరూ కలిసి విజయవంతం చేయ్యాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్‌చెన్నారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని స్థానిక ఆపార్టీ జిల్లా ప్రధానకార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్బంగా మనుక్రాంత్‌చెన్నారెడ్డి మాట్లాడుతు వైకాపా పానలతో రాష్ట్రం అతలాకుతలం అవుతుందన్నారు. సామాన్యుల జీవితం అగమ్యగోచరంగా తయారైందని, కూలీలకు ఉపాధి లేక, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు లేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పరిపాలన చేత కాక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలను పన్నుల రూపాంలో పీల్చిపిప్పి చేస్తున్నారని ఆరోపించారు. ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే మనరాష్ట్రంలో అన్నీ రకాలుగా ప్రజలను పన్నుల రూపంలో ప్రభుత్వం దోచుకుంటుందని దుయ్యబట్టారు. కేవలం బటన్‌నొక్కి డబ్బులను పప్పు బెల్లంలా పంచిపెట్టడమే పరిపాలన అని ముఖ్యమంత్రి అనుకుంటున్నారని రానున్న రోజుల్లోప్రజా ప్రభుత్వం ఎలా ఉంటుందో ఈ ముఖ్యమంత్రి చూడబోతున్నారని జోస్యం చెప్పారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ జనసేన,టిడిపి లు రానున్ న ఎన్నికల్లో కలిసి పోటీ చేయటాని న పార్టీ కార్యకర్తలతోపాటూ ప్రజలు స్వాగతిస్తున్నారని దీనిని చూసి వైకాపా నాయకులకు పిచ్చెకుతుందని ఎద్దేవా చేశారు. కరెంటు బిల్లులు కట్టుకోలేక సామాన్యులు, సిపిఎస్ రద్దుచేయ్యాలని ఉద్యోగులు, తీవ్ర ఆందోళలను చేస్తున్న ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్1న అవనిగడ్డనుండి రావాహి యాత్రను ప్రారంభిస్తున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు జగన్‌సమాధానం చెప్పలేక అక్రమ కేసులు బనాయించి ప్రజాస్వామ్యాన్ని అడ్డుకుంటున్నారని ఆదేవన వ్యక్తంచేశారు. అక్రమ అరెస్టులు, దౌర్జన్యాలతో ఉద్యమాలను ఆపలేరని, ప్రజా ఆగ్రహానికి గురైన పార్టీలు మనుగడ సాగించిన చరిత్ర లేదని గుర్తుచేవారు. రానున్న ఎన్నికల్లో వైకాపా పతనం ఖాయమని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావటం తద్యమన్నారు. అనంతరం వారాహి యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆపార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టిసుజయ్‌బాబు, నాయకులు ఆలియా, సుందర రామిరెడ్డి, కాశీరావు, రవీ ంద్ర, కరీం, ఉదయ్‌కిరణ్, శీనుముదిరాజ్, సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌ను కావలిలో నిలుపుదల చేయాలి

**కావలి, సెప్టెంబరు 29 ప్రభాతవార్త** ఇటీవల నూతనంగా ప్రారంభించిన వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుని కావలి రైల్వే స్టేషన్‌లో నిలుపుదల చేయాలని రైతు సంఘం నాయకులు మెట్టు మాల్యాద్రి యాదవ్ డిమాండ్ చేశారు. ఈ రైలు విజయవాడలో బయలుదేరి తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా చెన్నైకు వెళ్తుందని తెలిపారు. మార్గమధ్యలోని కావలిలో నిలుపుదల చేస్తే కావలి ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. వస్త్ర వ్యాపారానికి రెండో ముంబాయిగా ప్రసిద్ధి చెందిన కావలిలో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు నిలుపుదల చేస్తే కావలి పట్టణ ప్రజలకే గాక చుట్టుపక్కల మండలాల ప్రజలకు ఉపయోగకరంగా వుంటుందని తెలిపారు. నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి జోక్యం చేసుకొని కావలిలో ఈ రైలు నిలుపుదల చేసేందుకు కృషి చేయాలని ఆయన కోరారు.